మా అక్షరాలు - నిజాల నిప్పుకణికలు

# ప్రజా మంటలు

తెలంగాణ జాతీయ దినపత్రిక

సంపుటి : 5 పేజీలు - 8
సంచిక : 173 వెల - రూ 5:00

Email: prajamantalu@gmail.com www.prajamantalu.com ఎడిటర్: సిహెచ్.వి. ప్రభాకర్ రావు

Published From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnag. Medak,Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla,Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yad.

శుక్రవారం 23 ఆగస్టు 2024

## నామినేటెడ్ పదవుల వ్యవహారం కొలిక్కి!

**- సీఎం, మంత్రుల ఢిల్లీ పర్యటన**

హైదరాబాద్, (ప్రజా మంటలు):
ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గురువారం రాత్రి గంటలకు ఢిల్లీకి వెళ్లారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు శ్రీధర్‌బాబు, ఉత్తమ్ కుమార్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఇన్చార్జి దీపాదాస్ మున్షీ కూడా వెళ్తారని పార్టీ వర్గాలు తెలిపాయి. ఢిల్లీలోని పార్టీ పెద్దలతో సమావేశమై.. పీసీసీ అధ్యక్షుడి ఎంపిక, మంత్రివర్గ విస్తరణ, నామినేటెడ్ పదవుల భర్తీ తదితర అంశాలపై చర్చించే అవకాశమున్నట్టు సమాచారం.ఆ తర్వాత రాజీవ్‌గాంధీ విగ్రహావిష్కరణకు సోనియా గాంధీ, రాహుల్, ప్రియాంకలను ఆహ్వానిస్తారు. రూ.2లక్షల రుణమాఫీ చేసిన సందర్భంగా వరంగల్‌లో నిర్వహించ తలపెట్టిన కృతజ్ఞత సభకు రాహుల్‌గాంధీని ఆహ్వానించనున్నారు. తెలంగాణ నుంచి రాజ్యసభ సభ్యుడిగా అభిషేక్ మను సింఘ్వీ ఏకగ్రీవ ఎంపిక తదితర అంశాలపై పెద్దలతో చర్చించనున్నారు. రాష్ట్రంలో గడిచిన ఎనిమిది నెలల కాంగ్రెస్ ప్రభుత్వంలో అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ కార్యక్రమాలు, ఆరు గ్యారంటీల అమలు తదితర అంశాలపై కూడా చర్చించే అవకాశం ఉందని పార్టీ వర్గాలు తెలిపాయి. రాష్ట్రంలో గడిచిన ఎనిమిది నెలల కాంగ్రెస్ ప్రభుత్వంలో అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ కార్యక్రమాలు, ఆరు గ్యారంటీల అమలు తదితర అంశాలపై కూడా చర్చించే అవకాశం ఉందని పార్టీ వర్గాలు తెలిపాయి.




# బీజేపీతో భారాస కుమ్మక్కు..

- అదానీ కుంభకోణంలో మౌనమేళ మోదీ!
- అందుకే మాట్లాడటంలేదు: సీఎం రేవంత్
- దేశాన్ని అప్పులకుప్పగా మార్చి సంపదను మిత్రులకు పంచిన మోదీ
- దేశానికి రూ.183 లక్షల కోట్ల అప్పులు చేసి పెట్టారు.
- పరివారాన్ని కాపాడుకునే పనిలోనే ప్రధాని
- ఈడీ కార్యాలయం ఎదుట ధర్నాలో ముఖ్యమంత్రి ధ్వజం
- సచివాలయం లోపల తెలంగాణ తల్లి విగ్రహం పెడతామని వెల్లడి

హైదరాబాద్, (ప్రజా మంటలు):
అదానీ వ్యవహారాన్ని చట్టసభల్లో రాహుల్ గాంధీ బయటపెట్టారని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. కేంద్ర దర్యాప్తు సంస్థల్ని తమ గుప్పిట్లో పెట్టుకుని కొందరికే లబ్ది చేకూరేలా వ్యవహరిస్తున్న ప్రధాని మోదీ, కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా విధానాలకు నిరసనగా దేశంలోని అన్ని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) కార్యాలయాల ఎదుట కాంగ్రెస్ పార్టీ గురువారం ఆందోళనలు నిర్వహించింది. ఇందులో భాగంగా హైదరాబాద్‌లోని ఈడీ కార్యాలయం వద్ద మిగతా 2లో..



# రుణమాఫీపై పోరు ఆగదు

- అన్ని రంగాల్లో కాంగ్రెస్ విఫలం
- సరైన సమయంలో కేసీఆర్ ప్రజల్లోకి వస్తారు
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శలు

హైదరాబాద్, (ప్రజా మంటలు): కాంగ్రెస్ సర్కార్ అన్ని రంగాల్లో విఫలమవుతోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీరామారావు విమర్శించారు. సర్కార్ వైఫల్యాలను మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత ఎప్పటికప్పుడు గమనిస్తున్నారని.. సరైన సమయంలో ఆయన ప్రజల్లోకి వస్తారని కేటీఆర్ స్పష్టం చేశారు. హైదరాబాద్‌లో ఆయన మాట్లాడుతూ.. రుణమాఫీ చేయ కుండా ప్రభుత్వం పంచాయితీ ఎన్నికలకు వెళ్తుందని అనుకోవడం లేదని అన్నారు. గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహించడానికి ప్రభుత్వం భయపడుతోందని విమర్శించారు. 'బీసీ కులగణన చేసిన తర్వాత ఎన్నికలకు వెళ్తామని కాంగ్రెస్ చెప్పింది. సెప్టెంబర్ రెండో వారం నుంచి హామీ అమలు చేయాలని నిరసనలు తెలుపుతాం. సంపూర్ణ రుణమాఫీ చేయడానికి ప్రభుత్వం దగ్గర డబ్బులు లేవు. మేం అడగకపోతే ప్రభుత్వం రైతు భరోసా ఇవ్వదు. రైతులు తిరగబడతారనే ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మధిరలో ఇవాళ జరగాల్సిన కార్యక్రమాన్ని రద్దు చేసుకున్నారు. భట్టి చెప్పినట్లు రైతుల ఖాతాల్లో కేవలం రూ.7 వేల 500 కోట్లు మాత్రమే జమ అయ్యాయి. బీఆర్ఎస్ సర్కార్ దిగిపోయే సమయానికి రెవెన్యూ మిగులు రూ.5 వేల 300 కోట్లు ఉంది. అసెంబ్లీ సమావేశాల్లో రెవెన్యూ మిగులుపై ప్రభుత్వాన్ని నిలదీశాం. కానీ సీఎం రేవంత్ రెడ్డి బజారు భాష మాట్లాడి విషయాన్ని పక్కదోవ పట్టించారు' అని కేటీఆర్ పేర్కొన్నారు. అదానీ సంస్థలను మిగతా 2లో..

## పాలిట్రిక్స్

ప్రపంచంతో పోటీనట
ప్రయత్నాల్లో అధికారం,
భాగ్యనగర చరిత్రలో
కొత్త 'కథ'కు శ్రీకారం!

'బంగారు' తెలంగాణ
బాసలన్ని ఖతం,
నగరం పైనే 'దృష్టి'
నఖశిఖ పర్యంతం!

- న్యాలకంటి నారాయణ
9346200066

# 14 గంటల తరువాత కేసు నమోదా?

- క్రైమ్‌సీన్ మొత్తం మార్చేశారు
- దర్యాప్తు సవాల్‌గా మారింది
- రేప్, మర్డర్ కేసును కప్పిపుచ్చే యత్నం
- సుప్రీంకు కీలక వివరాలు వెల్లడించిన సీబీఐ
- కోల్‌కతా హత్యాచార ఘటనపై స్టేటస్‌కో రిపోర్ట్
- సీజేఐ సూచనతో సమ్మె విరమించిన వైద్యులు

న్యూఢిల్లీ, (ప్రజా మంటలు):
కోల్‌కతాలోని ఆర్‌జీ కర్ మెడికల్ కాలేజీలో వైద్యురాలిపై హత్యాచార ఘటన ను సుప్రీంకోర్టు సుమోటోగా విచారిస్తోంది. ఈ కేసులో దర్యాప్తు చేపట్టిన సీబీఐ గురువారం కోర్టుకు స్టేటస్ రిపోర్ట్ సమర్పించింది. ఇందులో కీలక విషయాలను న్యాయస్థానం దృష్టికి తీసుకెళ్లింది. తాము వెళ్లేసరికి క్రైమ్ సీన్ మొత్తాన్ని మార్చేశారని సీబీఐ ఆరోపించింది. 'ఈ ఘటనకు సంబంధించి కేసు నమోదు చేసిన 5 రోజుల తర్వాత దర్యాప్తును సీబీఐకి అప్పగించారు. దీంతో ఇప్పుడు దర్యాప్తు సవాల్‌గా మారింది. మేం ఐదు



రోజుల తర్వాత ఘటన జరిగిన ఆసుపత్రికి వెళ్లేసరికి క్రైమ్ సీన్‌ను మార్చినట్లు గుర్తించాం. ఇక బాధితురాలి దహన సంస్కారాలు పూర్తి చేసిన తర్వాత అర్ధరాత్రి సమయంలో ఎఫ్ఐఆర్ నమోదుచేయడం దిగ్భ్రాంతికరం. తొలుత ఆమెది ఆత్మహత్య అని కుటుంబసభ్యులకు మిగతా 3లో..

# తెల్లరేషన్‌కార్డుదారులకు శుభవార్త

- జనవరి నుంచి సన్న బియ్యం అందజేత
- అవసరమైన చోట రాయితీ ధరలకు గోధుమలు అందిస్తాం
- కాంగ్రెస్ ప్రభుత్వ ఎన్నికల వాగ్దానంలో ఈ పథకం అత్యంత కీలకం
- నాణ్యమైన బియ్యం వినియోగదారులకు అందించడానికి ప్రాధాన్యత
- పీడీఎస్ బియ్యం దారి మళ్లిస్తే కఠిన చర్యలు
- రేషన్ డీలర్ల సమస్యలు పరిష్కరించి వారికి ప్రోత్సాహకాలు అందిస్తాం
- చౌక ధరల దుకాణాల్లో ఖాళీలను వెంటనే భర్తీ చేయాలి
- రాష్ట్ర స్థాయి విజిలెన్స్ కమిటీ సమావేశంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి
- హాజరైన మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి

హైదరాబాద్, (ప్రజా మంటలు):
రాష్ట్రంలో రేషన్‌కార్డు దారులందరికీ వచ్చే ఏడాది జనవరి నుంచి సన్న రకం బియ్యం పంపిణీ చేయనున్నట్టు పౌరసరఫరాలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి తెలిపారు.సచివాలయంలో జరిగిన రాష్ట్ర స్థాయి విజిలెన్స్ కమిటీ సమావేశానికి రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డితో కలిసి హాజరయ్యారు. పౌరసరఫరాలశాఖకు మిగతా 2లో..



## ప్రజా నాడి




# గ్రూప్-2 రీషెడ్యూల్


**- డిసెంబర్ 15, 16 తేదీల్లో పరీక్షల నిర్వహణ**

హైదరాబాద్, (ప్రజా మంటలు):
తెలంగాణలో గ్రూప్-2 పరీక్షలకు కొత్త షెడ్యూల్ వచ్చేసింది. డిసెంబర్ 15, 16 తేదీల్లో ఈ పరీక్షలు నిర్వహించనున్నట్లు టీజీపీఎస్సీ గురువారం ఓ ప్రకటనలో వెల్లడించింది. తొలుత ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం ఈ పరీక్షలు ఆగస్టు 7, 8 తేదీల్లోనే జరగాల్సి ఉంది. కానీ, డీఎస్సీ, గ్రూప్ -2 పరీక్షల మధ్య వారం రోజులు మాత్రమే వ్యవధి ఉండటంతో ఈ పరీక్షలను వాయిదా వేయాలంటూ అభ్యర్థులు ఆందోళన వ్యక్తం చేశారు. దీంతో గ్రూప్ 2 పరీక్షలను డిసెంబర్‌కు రీషెడ్యూల్ చేస్తున్నట్లు ప్రకటించిన టీజీపీఎస్సీ.. తాజాగా పరీక్షల షెడ్యూల్‌ని విడుదల చేసింది. మొత్తం 783 గ్రూప్-2 పోస్టులకు 5.51లక్షల మంది దరఖాస్తు చేసుకున్నారు. కొత్త షెడ్యూల్ ప్రకారం.. రెండు సెషన్లలో పరీక్ష నిర్వహించనున్నారు. ఉదయం 10గంటల నుంచి 12.30గంటల వరకు ఒక సెషన్, మధ్యాహ్నం 3గంటల నుంచి సాయంత్రం 5.30గంటలవరకు రెండో సెషన్‌లో పరీక్షలు జరుగుతాయని టీజీపీఎస్సీ కార్యదర్శి డా.ఇ. నవీన్ నికోలస్ వెల్లడించారు. ఈ పరీక్షలు ప్రారంభానికి వారం రోజుల ముందునుంచి హాల్‌టికెట్లను డౌన్‌లోడ్ చేసుకోవచ్చని పేర్కొన్నారు.-

# కాళేశ్వరం డిజైన్లపై కేసీఆర్,హరీశ్‌రావులు ఒత్తిడి తెచ్చారు

- దీనికి అధికారుల నిర్లక్ష్యం తోడైంది - ప్రాజెక్టు నిర్మాణ సమయంలోనే తప్పిదాలు - మేడిగడ్డ ఘటన తర్వాత కూడా సరిదిద్దే అవకాశం ఉన్నా పట్టించుకోలేదు - జస్టిస్ పీసీ ఘోష్ ఎదుట విశ్రాంత ఈఎన్సీ నరేందర్ రెడ్డి వివరణ

హైదరాబాద్, (ప్రజా మంటలు):
కాళేశ్వరం ప్రాజెక్టు డిజైన్ల విషయంలో మాజీ సీఎం కేసీఆర్, హరీశ్‌రావు ఒత్తిడి తెచ్చారని విశ్రాంత ఈఎన్సీ నరేందర్‌రెడ్డి పేర్కొన్నారు. బ్యారేజీల నిర్వహణ సరిగా లేదని, సరిదిద్దే అవకాశం ఉన్నా తగిన రీతిలో స్పందించలేదని వెల్లడించారు. గురువారం జస్టిస్ పీసీ ఘోష్ కమిటీ రెండోరోజు విచారణ చేపట్టగా కమిషన్ ఎదుట మాజీ ఈఎన్సీ మురళీధర్, సీడీవో మాజీ ఈఎన్సీ నరేందర్ రెడ్డి హాజరయ్యారు. ఈ మేరకు ప్రాజెక్ట్?కు సంబంధించిన కీలక అంశాలను వివరించారు.కాళేశ్వరం ప్రాజెక్టు డిజైన్ల విషయంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్?, హరీశ్‌రావు ఒత్తిడి తెచ్చారని సీడీవో విశ్రాంత ఈఎన్సీ నరేందర్ రెడ్డి ఆరోపించారు. కేసీఆర్, హరీశ్‌రావుతో పాటు ఉన్నతాధికారులు డిజైన్లు త్వరగా ఆమోదించాలని తమను ఒత్తిడికి గురిచేశారని పేర్కొన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో అవకతవకలపై విచారణ చేస్తున్న జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ చేపట్టిన విచారణలో భాగంగా ఇవాళ కమిషన్ ముందు సీడీవో మాజీ ఈఎన్సీ నరేందర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన కీలక అంశాలను ప్రస్తావించారు.బ్యారేజీలు నిర్మించాల్సిన ప్రాంతాలకు అనుగుణంగానే డిజైన్లు రూపొందించామని సీడీవో మాజీ ఈఎన్సీ నరేందర్ రెడ్డి కమిషన్‌కు వివరించారు. సీడబ్ల్యూసీకి పంపిన తర్వాత కూడా డిజైన్లలో కొన్ని మార్పులు జరిగాయని వెల్లడించారు. బ్యారేజీల నిర్వహణ సరిగా లేదని, మేడిగడ్డ ఘటన తర్వాత కూడా సరిదిద్దే అవకాశం ఉందని



మొదటి పేజీ తరువాయి

## తెల్లరేషన్‌కార్డుదారులకు శుభవార్త

సంబంధించిన కార్యకలాపాలపై ఉన్నత స్థాయి సమీక్ష చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ ఎన్నికల వాగ్దానంలో ఈ పథకం అత్యంత కీలకమని ఉద్ఘాటించారు. నాణ్యమైన బియ్యం వినియోగదారులకు అందించడం ప్రాధాన్యత అని వివరించారు. అవసరమైన చోట రాయితీ ధరలకు గోధుమలు కూడా సరఫరా చేయాలని కూడా అధికారులను ఆదేశించారు. పీడీఎస్ బియ్యం దారి మళ్లిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రేషన్ డీలర్ల సమస్యలు ప్రభుత్వం పరిష్కరించి వారికి ప్రోత్సాహకాలు అందజేస్తుందని హామీ ఇచ్చారు. చౌక ధరల దుకాణాల్లో 1,629 ఖాళీలు ఉన్నాయని ఆరా తీసిన ఉత్తమ్..వెంటనే భర్తీ చేయాలని అధికారులను కోరారు. వివిధ సమస్యలపై 10 రోజుల్లో సమగ్ర నివేదిక అందజేస్తామని పౌరసరఫరాల శాఖ కమిషనర్ డీఎస్ చౌహాన్ మంత్రికి హామీ ఇచ్చారు.

### కాళేశ్వరం డిజైన్లపై కేసీఆర్,హరీశ్‌రావులు ఒత్తిడి తెచ్చారు

వ్యాఖ్యానించారు. సరిదిద్దే అవకాశం ఉన్నా తగిన రీతిలో స్పందించలేదని తెలిపారు. డిజైన్లు, డ్రాయింగ్‌లకు ఫైనల్ అప్రూవల్‌కు మొదటగా సంతకం చేయలేదని చెప్పారు. మాజీ సీఎం కేసీఆర్, హరీశ్‌రావు, ఉన్నతాధికారుల ఒత్తిడి వల్ల సంతకాలు చేశానని మాజీ ఈఎన్సీ నరేందర్ రెడ్డి తెలిపారు. త్వరగా చేయాలన్న ఒత్తిడి వల్ల హడావుడిగా అన్ని అప్రూవల్ చేశామని చెప్పారు. మేడిగడ్డ ప్రతి డిజైన్‌లో సీడీవో పాటు ఎల్అండ్‌టీ సంస్థ పాల్గొందని వివరించారు. ప్రాజెక్టు నిర్మాణ సంబంధిత చర్చల్లో తాను పాల్గొనలేదని వెల్లడించారు. ప్రాజెక్టు నిర్మాణం జరిగేటప్పుడే ప్రభుత్వం ఒత్తిడి, అధికారుల నిర్లక్ష్యం వల్ల తప్పిదాలు జరిగాయని వివరించారు. పైనుంచి ఒత్తిడి వల్ల క్వాలిటీ కంట్రోల్ చెక్ సరిగా చేయలేదని, బ్యారేజీల నిర్వహణ, గేట్ల ఆపరేషన్ సైతం సరిగా చేయలేదని పేర్కొన్నారు.

# రైతులను రెచ్చగొట్టవద్దు

### - అర్హులందరికీ రుణమాఫీ - సీఎం రేవంత్ హామీ

హైదరాబాద్, (ప్రజా మంటలు):

రైతుల ముసుగులో బీఆర్ఎస్ ధర్నాలు చేస్తోందని సీఎం రేవంత్‌రెడ్డి మండిపడ్డారు. ఏ రైతుకు మాఫీ కాకున్నా..కలక్టర్ కార్యాలయంలో కౌంటర్ పెట్టిన. 18 వేల కోట్లు రైతుల ఖాతాలో వేశాం. కేటీఆర్? తప్పుడు మాటలు మానుకో మాది ప్రజా పాలన రైతులకు..ప్రజలకు అందుబాటులో ఉన్నాం. రోజూ మేము 18 గంటలు ప్రజల మధ్యనే ఉంటున్నాం. ధర్నా చేయాల్సిన అవసరం ఏముంది. ప్రజల్ని పట్టించుకోకుండా ఉన్నారు మీరు. కాకుల లెక్క.. గద్దల లెక్క పిక్కుతున్నది వీళ్లే కదా. కేటీఆర్..హరీష్ లాంటి సన్నాసులు కదా మిమ్మల్ని దోచుకుంది. వాళ్ళు మిమ్మల్ని మోసం చేయడానికి వస్తున్నారు. పదేళ్లలో మీరు ఎంత మాఫీ చేశారు.. మేము ఎంత చేశామో చర్చకు సిద్ధం. నెక్టు మా జగ్గన్న నే చూసుకుంటారు. సోషల్ మీడియా నీ నమ్ముకున్న మోడీ ఏమయ్యారు. మీరు అంతే ఐతరు 400 గెలుస్త అని మోడీ ప్రచారం చేసుకున్నారు.. ఏమైంది. వచ్చే ఎన్నికల్లో 39 లో 9 కూడా రావు' అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఇకపోతే రూ.2 లక్షల రుణమాఫీకి కాంగ్రెస్ ప్రభుత్వం వందశాతం కట్టుబడి ఉందని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. బీఆర్ఎస్ సన్నాసుల మాటలు నమ్మికొని రైతులు ఆగం కావద్దని సూచించారు. హైదరాబాద్‌లో ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో అర్హులైన ప్రతి ఒక్క రైతుకి న్యాయం చేసేందుకు తాము సిద్ధంగా ఉన్నట్లు చెప్పారు. కొన్ని సాంకేతిక కారణాలతో కొందరికి మాత్రమే రుణాలు మాఫీ జరగలేదని, త్వరలోనే పూర్తిగా రుణాలు మాఫీ అవుతాయని పేర్కొన్నారు. ఏ ఒక్కరికి రుణం మాఫీ కాకపోయినా.. ఇక్కడ తాము ఉన్నామన్న విషయాన్ని మర్చిపోవద్దని కోరారు. 'ఏ రైతుకి రుణమాఫీ రాకపోయినా మేం ఉన్నాం. కలెక్టర్ ఆఫీసుల్లో కుర్చీ వేసి ఆఫీసర్లను కూర్చోబెట్టాం. రైతు విషయంలో కొందరు దొంగ దీక్షలు చేస్తున్నారు. రైతులకు రోడ్డెక్కాల్సిన బాధ ఏమొచ్చింది? సన్నాసులను నమ్మికొని ఆగం కావద్దు. రైతుల సమస్యలు విననప్పుడు ధర్నాలు చేయాలి. మీ సమస్యలు వినడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది. తొందర పడొద్దని కర్షక సోదరులను కోరుతున్నాం. రైతుల సమస్యను ప్రభుత్వం వింటుంది. పదేళ్లు దోచుకున్న వాళ్లను, ఆరునెలల కింద బొంద పెట్టిన వారిని మళ్ళీ గ్రామాల్లోకి ఎందుకు రానిస్తున్నారు. రుణమాఫీ హామీ అమలు చేయడంతో హరీశ్ తన పదవికి రాజీనామా చేయాల్సి వస్తుందని ఇవాళ కొత్త డ్రామా మొదలు పెట్టారని మండిపడ్డిపడ్డారు. డ్రామాలో భాగంగానే దేవాలయాల వద్ద నిరసనలు చేస్తున్నారు. బీఆర్ఎస్ నాయకులు సోషల్ మీడియాలో అబద్దాలను ప్రచారం చేస్తున్నారు. వారిపట్ల ప్రతిఒక్కరు అప్రమత్తంగా ఉండాలి. రుణమాఫీ చేయడంతో బీఆర్ఎస్ నేతలకు ఏం చేయాలో పాలుపోవట్లేదు. దీంతో అబద్దాలకు తెరతీశారు. కేటీరామారావు రుణమాఫీ విషయంలో పచ్చి అబద్దాలు చెబుతున్నారు. వారు రూ.లక్ష రుణం మాఫీ చేయడానికే ఆపసోపాలు పడ్డారు. అప్పటికీ అందరికీ పూర్తి చేయలేదు. కానీ మేం ఇచ్చిన మాట ప్రకారం రూ.2 లక్షల రుణాలను మాఫీ చేశాం' అని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

### బీజేపీతో భారాస కుమ్మక్కు..

చేపట్టిన ధర్నాలో సీఎం పాల్గొని మాట్లాడారు. 'దేశానికి రూ.183 లక్షల కోట్ల అప్పులున్నాయి. 16 మంది ప్రధానులు చేసిన అప్పుల కంటే నరేంద్ర మోదీ రెండింతలు ఎక్కువ చేశారు. మోదీ తన పరివారాన్ని కాపాడుకోవడానికి ప్రయత్నిస్తున్నారని మండిపడ్డారు. దేశాన్ని మోదీ, అమిత్‌షా, అదానీ, అంబానీ చెరబట్టారు. సెబీ ఛైర్‌పర్సన్ అక్రమాలపై విచారణ జరపాలి. వర్సిటీలు, ప్రాజెక్టులను మొదలుపెట్టిన దార్శనిక ప్రధాని నెహ్రూ. ఇందిరా గాంధీ భూసంస్కరణలు ప్రవేశపెట్టి బలహీనవర్గాలకు భూములు పంచారు. రాజీవ్‌గాంధీ తెచ్చిన సాంకేతిక విప్లవం వల్లే ఐటీ అభివృద్ధి సాధ్యమైంది. ఇప్పుడు రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఉందని రేవంత్‌రెడ్డి తెలిపారు. ఎడ్యుకేషన్, ఇరిగేషన్ మా ప్రయారిటీ అని నెహ్రూ పరిపాలన సాగించారని, బ్యాంకులను రైతుల కోసం ఇందిరాగాంధీ జాతీయం చేశారని అన్నారు. పేదలకు భూములు ఇచ్చి ఇందిరాగాంధీ ఆత్మగౌరవం పెంచారని, సాంకేతిక రంగాన్ని పెంచి పోషించారు రాజీవ్ గాంధీ అని రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. సాంకేతిక విప్లవం తెచ్చారు రాజీవ్ గాంధీ అని, పీవీ లాంటి ప్రధానులు దేశం కోసం ప్రణాళికలు రచించి దేశాన్ని ముందుకు నడిపించారన్నారు. స్వతంత్ర పోరాటం కోసం గుజరాత్ నుండి గాంధీ.. వల్లభాయ్ పటేల్ బయలుదేరారని, అదే గుజరాత్ నుండి.. మోడీ.. అమిత్ షా లు బయలు దేరారని, ఆ ఇద్దరినీ చూస్తే దేశం గర్విస్తుంది? ఈ ఇద్దరు దేశం సంపద లూటీ చేస్తున్నారన్నారు. అంతేకాకుండా..'బీఆర్ఎస్ సన్నాసులు ఈ విషయంలో బీజేపీ నీ ఎందుకు నిలదీయడం లేదన్నారు. . బీజేపీలో బీఆర్ఎస్ విలీనం అవుతుందో.. మలినం అవుతుందో వాళ్ళ ఇష్టం. కేసీఆర్ ఎందుకు బీజేపీ దోపిడీ మీద ఎందుకు స్పందించడం లేదు. ట్విట్టర్ టిల్లు ఎందుకు మాట్లాడరు. బీజేపీకి అనుకూలం కాబట్టే ఆయన స్పందించరు. జేసీసీ విషయంలో బీఆర్ఎస్ విధానం ఏంటి..? అమిత్ షా.. మోడీని మెప్పించడానికి రాజీవ్ గాంధీ విగ్రహం తీసేస్త అంటున్నారు. ఎయిర్ పోర్ట్ కి రాజీవ్ గాంధీ పేరు మారుస్తాం అంటున్నారు. చెయ్ వేసి చూడు.. వీపు పగలకొట్టక పోతే పేరు మార్చుకుంట. తెలంగాణకి తల్లి సోనియా గాంధీ. సచివాలయం బయట కాదు.. లోపల తెలంగాణ తల్లి విగ్రహం పెడతాం. పదేళ్లు ఈ సన్నాసులు ఎందుకు పెట్టలేదు తెలంగాణ తల్లి విగ్రహం.

మోడీ తీరుతో ఆదానీ ఆస్తులు రెట్టింపు

హైదరాబాద్ నగరంలోని ఈడీ ఆఫీసు వద్ద కాంగ్రెస్ చేపట్టిన ధర్నా విజయవంతమయ్యింది. ఈ కార్యక్రమానికి సీడబ్ల్యూసీ మెంబర్ సల్మాన్ కుర్షిద్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ... ప్రధాని మోడీ నల్లధనం తెస్తానని.. పేదల ఖాతాలో పదిహేను లక్షలు వేస్తానని 15 పైసలు కూడా వేయలేదని విమర్శించారు. అదానీని మాత్రం ప్రపంచంలోనే ధనవంతులు జాబితాలో మోడీ చేర్చారన్నారు. రాహుల్ గాంధీ ప్రధాని కావడమే లక్ష్యంగా పనిచేద్దాం లేదంటే మోడీ ఈ దేశాన్ని నలుగురి చేతిలో పెట్టి నాశనం చేస్తారంటూ వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్, బీజేపీ ఒకటయ్యాయని.. లేదంటే 14 ఎంపీ సీట్లను కాంగ్రెస్ గెలిచేదని పేర్కొన్నారు. మోడీని ఎవరు వ్యతిరేకిస్తే వాళ్లపై ఈడి దాడులు జరుగుతున్నాయని.. కానీ ఆదాని అక్రమాస్తులపై ఎందుకు విచారణ జరగడం లేదని ప్రశ్నించారు. సెబీ చైర్మన్‌ను వెంటనే విధుల నుంచి తప్పించాలని మరో మంత్రి శ్రీధర్ బాబు డిమాండ్ చేశారు. అదానీ ఆస్తులు అక్రమంగా పెంచడంపై న్యాయవిచారణ జరగాలన్నారు. అదానీ వ్యవహారంపై జేపీసీతో విచారణ జరిపించాలని మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు.

# రుణమాఫీపై పోరు ఆగదు

కేసీఆర్ తెలంగాణలో అడుగుపెట్టనివ్వలేదని కేటీఆర్ అన్నారు. 'అదానీ విషయంలో రాహుల్ గాంధీకి, రేవంత్ రెడ్డికి తేడాలు ఉన్నాయి. ఆయనపై సుప్రీంకోర్టు జడ్జితో విచారణ జరపాలని డిమాండ్ చేస్తున్నాం. అదానీ కంపెనీతో పాత బస్తీలో కరెంటు బిల్లులు వసూలు చేయిస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వాలు ఉన్న చోట అదానీ కంపెనీకి అవకాశం కల్పిస్తున్నారు. తెలంగాణ తల్లి అంటే అందరికి రోల్ మోడల్. సెక్రటేరియట్ ముందు రాష్ట్ర ప్రజలకు ఆమోదయోగ్యమైన తెలంగాణ తల్లి విగ్రహం పెట్టాలని బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు నిర్ణయించింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, తెలంగాణ బిడ్డ అంజయ్యను అవమానించిన మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ విగ్రహాన్ని సచివాలయం ముందు ఎలా పెడతారు. తెలంగాణ చరిత్రలోంచి కేసీఆర్‌ని ఎవరూ చెరిపేయలేరు. ముఖ్యమంత్రిగా రేవంత్ సాధించిన రికార్డ్ ఏదైనా ఉందా అంటే అది ఢిల్లీకి వెళ్లడమే. సీఎంగా ఇప్పటివరకు ఆయన 20 సార్లు దేశరాజధానికి వెళ్లారు. ఇదొక్కటే రేవంత్ సాధించిన ఘనత' అని కేటీఆర్ విమర్శనాస్త్రాలు సంధించారు. రాష్ట్రం సిద్ధించినా.. కాంగ్రెస్ పాలనలో పరాయి పాలకుల ఛాయలు కనిపిస్తున్నాయని కేటీఆర్ విమర్శించారు. 'అసెంబ్లీ మీడియా సలహాదారు ప్రసన్న కుమార్, రాజ్యసభ సభ్యుడు అభిషేక్ మను సింఘ్వి, తెలంగాణ ఎన్.ఎస్.యూ.ఐ రాష్ట్ర అధ్యక్షుడు.. వీళ్లందరు ఏ రాష్ట్రానికి చెందిన వారు? కాంగ్రెస్ పార్టీకి తెలంగాణలో ఒక్క రాజ్యసభ సభ్యుడు దొరకలేదా? అభిషేక్ మను సింఘ్వి తెలంగాణ గురించి మాట్లాడితే ఎనిమిది మంది ఎంపీలు ఏం చేస్తారు? మూడు ఎస్సీ పార్లమెంట్ స్థానాల్లో కాంగ్రెస్ ఒక్క సీటూ మాదిగలకు ఇవ్వలేదు' అని కేటీరామారావు విమర్శించారు.

**రైతు రుణమాఫీ కోసం బీఆర్ఎస్ పోరు బాట**

రైతు రుణమాఫీ కోసం బీఆర్ఎస్ పోరు బాటపట్టింది. రేవంత్ సర్కార్ మెడలు వంచి ఎటువంటి ఆంక్షల్లేకుండా రైతులందరికీ రూ.2 లక్షల రుణమాఫీ చేయాలనే డిమాండ్‌తో రాష్ట్రవ్యాప్తంగా 119 అసెంబ్లీ నియోజకవర్గాల్లో ధర్నా చేపట్టింది. రాష్ట్ర రైతాంగానికి బాసటగా నిలవాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు పార్టీ శ్రేణులు కదంతొక్కారు. అన్ని మండల కేంద్రాల్లో రైతుల కలిసి పార్టీ కార్యకర్తలు ధర్నా చేపట్టారు. కొన్ని చోట్ల పోలీసులు అడ్డుకుంటున్నప్పటికీ.. నిరసన కొనసాగిస్తున్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీని నిలుపుకోవాలని, రైతులందరికీ రుణాలు మాఫీ చేయాలని డిమాండ్ చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా పెద్దపెట్టున నినాదాలు చేసారు. చేవెళ్లలో సబితతో కలసి కెటిఆర్ ధర్నాకు దిగారు. జిల్లాల్లో నేతలు ధర్నాల్లో పాల్గొన్నారు. రైతు రుణమాఫీ విషయంలో సీఎం రేవంత్ రెడ్డికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మరోసారి సవాల్ విసిరారు. రేవంత్‌కు దమ్ముంటే ఎలాంటి సెక్యూరిటీ లేకుండా గ్రామాల్లోకి రావాలని పిలిచారు. రుణమాఫీ జరిగిందో.. లేదో గ్రామాల్లోకి వెళ్లి అడుగుదామని అన్నారు. రాష్ట్రంలో ఎలాంటి ఆంక్షలు లేకుండా రైతులకు రూ. 2 లక్షలు రుణ మాఫీ చేయాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ పార్టీ భారీ ధర్నా చేపట్టింది. చేవెళ్లలో నిర్వహించిన ఈ ధర్నాలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన కేటీఆర్.. 'రైతు రుణమాఫీ చెయ్యకపోతే నీ లాగుల్లో తొండలు వదిలి రుణమాఫీ అయ్యేదాకా వదిలిపెట్టం' అని ఘాటైన వ్యాఖ్యలు చేశారు.బీఆర్ఎస్ అంటే భారత రాష్ట్ర సమితి మాత్రమే కాదని.. భారత రైతు సమితి కూడా అని కేటీఆర్ పేర్కొన్నారు. ఇది ఆరంభం మాత్రమేనని.. అంతం కాదని కాంగ్రెస్ ప్రభుత్వానికి కేటీఆర్ వార్నింగ్ ఇచ్చారు. ప్రతి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులను వెండపడుతామన్నారు. రైతు రుణమాఫీ అని మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం నశించాలని, సీఎం డౌన్ డౌన్ అంటూ కేటీఆర్ నినదించారు. మూడు రోజుల క్రితం నర్కోడా గ్రామానికి వెళ్లానని.. గ్రామాల్లో ఇప్పుడు కళ తప్పిందని అక్కడి ప్రజలు అన్నారని కేటీఆర్ చెప్పుకొచ్చారు. డిసెంబర్ 9 నాడు అధికారంలోకి రాగానే రైతు రుణమాఫి చేస్తానని సోనియా గాంధీ మీదా ఒట్టు వేసి చెప్పాడని రేవంత్ రెడ్డిపై విమర్శలు గుప్పించారు. రైతుల రుణమాఫి కావాలంటే రూ. 49 వేల కోట్లు ఖర్చు అవుతుందని బ్యాంకు అధికారులు చెప్పారని గుర్తు చేశారు. పార్లమెంట్ ఎన్నికల సమయంలో దేవుల్ల మీద ఒట్టు పెట్టారని.. రైతు రుణమాఫి చేస్తామని చెప్పి మోసం చేశారని విమర్శించారు. 'దేవెళ్ళు కూడా అడుగుతున్నారు.. రేవంత్ రెడ్డి ఎక్కడకి పోయాడని.. మమ్మల్ని మోసం చేశాడని.' అని తనదైన శైలిలో సీఎంపై విరుచుకుపడ్డారు కేటీఆర్. డబ్బులు లేక రైతు రుణమాఫీ విషయంలో కొర్రీలు పెట్టారని దుయ్యబట్టారు. రూ. 31 వేల కోట్లు అవసరమని కేబినెట్‌లో పెట్టారని.. బ్జడెట్‌లో చూస్తే రూ. 26 వేల కోట్లే పెట్టారని విమర్శించారు. ఇదే అంశంపై అసెంబ్లీలో తాము ప్రశ్నిస్తే తమ మైక్‌లు కట్ చేశారని కేటీఆర్ ఆరోపించారు. ఇదే సమయంలో ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డికి అసెంబ్లీలో జరిగిన అవమానంపైనా కేటీఆర్ మాట్లాడారు. 'అసెంబ్లీలో సబితక్క పాపం ఒక్క మాట అనలేదు. ఇంట్లో దోమలు కుడుతున్నాయి.. ఇంటి బయలకు పోతే కుక్కలు కరుస్తున్నాయి అని అసెంబ్లీలో సబితక్క మాట్లాడింది. అక్కలను నమ్ముకుంటే నీ బ్రతుకు జూబ్లీ బస్టాండ్ అవుతుందని సబితమ్మను టా÷−గ్గ÷ట్ చేశారు రేవంత్. నిండు శాసనసభలో సబితక్కను అవమానించారు.' అని సీఎం రేవంత్ రెడ్డి తీరును తూర్పారబట్టారు. రైతు రుణమాఫీ కాలేదని రైతులందరూ ఇవాళ రేవంత్ రెడ్డి చావు డబ్బు కొడుతున్నారని కేటీఆర్ వ్యాఖ్యానించారు. రేవంత్ రెడ్డి సొంత గ్రామం కొండారెడ్డిపల్లిలో రైతు రుణమాఫీ పూర్తిగా కాలేదన్నారు. కొండారెడ్డిపల్లి రైతుల దగ్గరకు పోదామని తాను సవాల్ చేస్తే.. తన సవాల్‌ను సీఎం రేవంత్ రెడ్డి స్వీకరించలేదు ఎద్దేవా చేశారు. కొండారెడ్డిపల్లిలో రైతు రుణమాఫి జరిగిందని రైతులు చెబితే తాను వెంటనే రాజకీయ సన్యాసం తీసుకుంటానని అన్నారు. రూ. 7,500 కోట్లు మాత్రమే రైతు రుణమాఫీ జరిగిందని డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క బ్యాంకర్లతో అంటున్నారని.. ఎటువంటి ఆంక్షలు లేకుండా రూ. 2 లక్షల రైతు రుణమాఫి చేయాల్సిందేనని కేటీఆర్ డిమాండ్ చేశారు. రుణమాఫీ పూర్తిగా చేసే వరకు వదిలిపెట్టే ప్రసక్తే లేదన్నారు. రైతుబంధు కోత పెట్టేందుకు కూడా రేవంత్ సర్కార్ సిద్ధంగా ఉందన్నారు.

## ఎమ్మెల్సీ కవితకు మరోసారి అస్వస్థత

### - ఎయిమ్స్‌కు తరలింపు

న్యూఢిల్లీ (ప్రజా మంటలు):




బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత మరోసారి అస్వస్థతకు గురయ్యారు. గైనిక్ సమస్యతోపాటు వైరల్ జ్వరంతో బాధపడుతున్నారు. ఈ మేరకు జైలు డాక్టర్ల సిఫార్సు మేరకు వైద్య పరీక్షల నిమిత్తం ఎమ్మెల్సీ కవితను తీహార్ జైలు అధికారులు ఢిల్లీ ఎయిమ్స్ ఆస్పత్రికి తరలించారు. ఆస్పత్రికి చేరుకున్న వెంటనే ఆమెకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ప్రస్తుతం ఆమెకు వైద్యులు చికిత్స అందిస్తున్నారు. ప్రస్తుతం కవిత ఆరోగ్యం నిలకడగా ఉందని, ఎలాంటి ప్రమాదం లేదని జైలు అధికారులు తెలిపారు. కాగా, కవిత గత కొంతకాలంగా గైనిక్ సమస్యతో బాధపడుతున్న విషయం తెలిసిందే. ఇటీవల జూలై 16న కూడా అస్వస్థతకు గురైంది. ప్రస్తుతం కవిత తీవ్ర జ్వరం, నీరసంతో బాధపడుతున్నట్లు వైద్యులు తెలిపారు. మళ్లీ అనారోగ్యం బారిన పడడంతో పార్టీ నాయకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో అరెస్ట్ అయిన ఎమ్మెల్సీ కవిత గత 5 నెలలుగా జైలులోనే ఉన్నారు. అనారోగ్యం కారణంగా ఈడీ, సీబీఐ కేసుల్లో బెయిల్ మంజూరు చేయాలని కోరుతూ కవిత దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణను సుప్రీంకోర్టు ఆగస్టు 27కు వాయిదా వేసింది. అయితే బెయిల్ పిటిషన్‌పై ఈడీ కౌంటర్ దాఖలు చేయకపోవడంపై ధర్మాసనం ఆగ్రహం వ్యక్తం చేసింది.

## దేశంలో భారీగా నకిలీ యూనివర్సిటీలు

### - మొత్తం 21 వర్సిటీలు ఉన్నట్లు గుర్తింపు

### - ఏపీలో రెండింటిని గుర్తించిన యూజీసీ

న్యూఢిల్లీ (ప్రజా మంటలు):




దేశవ్యాప్తంగా భారీగా నకిలీ యూనివర్సిటీలు ఉన్నట్లు యూజీసీ గుర్తించింది. మొత్తం 21 నకిలీ వర్సిటీలు ఉన్నట్లు యూజీసీ తన ప్రకటనలో వెల్లడించింది. వాటిలో ఏపీకి సంబంధించి రెండు యూనివర్సిటీలు ఉన్నట్లు గుర్తించింది. గుంటూరులోని కాకుమానివారితోటలోని క్రైస్ట్ న్యూ టెస్టమెంట్ డీమ్డ్ యూనివర్సిటీ, విశాఖపట్నంలోని బైబిల్ ఓపెన్ యూనివర్సిటీ ఆఫ్ ఇండియా.. ఈ రెండు యూనివర్సిటీలను నకిలీవిగా యూజీసీ ప్రకటించింది. ఇలాంటి నకిలీ వర్సిటీలకు డిగ్రీలు ప్రదానం చేసే అధికారం లేదని, ఈ విద్యా సంస్థలు ఇచ్చిన ధ్రువపత్రాలు చెల్లుబాటు కావని యూజీసీ పేర్కొంది. మరోవైపు యేటా యూజీసీ నకిలీ యూనివర్సిటీలను ప్రకటిస్తున్నా, ఉన్నత విద్యాశాఖ ఎలాంటి చర్యలూ తీసుకోవడం లేదని పలువురు విమర్శలు చేస్తున్నారు. కనీసం వాటి యజమానులను పిలిచి మాట్లాడిన దాఖలాలు కూడా లేవని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని విజయవాడ, గుంటూరు, విశాఖపట్నం నగరాల్లో తమిళనాడు, పంజాబ్, కర్ణాటక రాష్ట్రాలకు చెందిన కొన్ని యూవర్సిటీల పేర్లతో యధేచ్ఛగా కోర్సులు నిర్వహిస్తున్నారు. వన్ సిట్టింగ్‌లోనే డిగ్రీ సర్టిఫికెట్లు ఇస్తామంటూ అమాయక ప్రజాలను బురిడీ కొట్టిస్తున్నారు. అయితే అవి నకిలీ యూనివర్సిటీలని తెలియని చాలామంది విద్యార్థులు వాటిల్లో ప్రవేశాలు పొందుతున్నారు. తీరా డబ్బు, సమయం వెచ్చించి చదివిన తర్వాత ఆ ధ్రువపత్రాలు చెల్లవని చెబుతుండటంతో తీవ్రంగా నష్టపోతున్నారు. ఇప్పటికైనా ఉన్నత విద్యా శాఖ, ఉన్నత విద్యా మండలి నకిలీ విశ్వవిద్యాలయాలపై దృష్టి పెట్టాలని, వాటిని ప్రక్షాలన చేయాలని విద్యావేత్తలు కోరుతున్నారు.




## తమిళనాడులో కొత్త పార్టీ

### - గుర్తు, జెండాను ఆవిష్కరించిన నటుడు విజయ్

చెన్నై (ప్రజా మంటలు):

తమిళ అగ్ర నటుడు, దళపతి విజయ్ రాజకీయ అరంగేట్రంలో మరో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఆయన పార్టీ తమిళగ వెట్రి కజగం జెండాను, పార్టీ గుర్తును ఆవిష్కరించారు. చెన్నైలోని టీవీకే పార్టీ కార్యాలయంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో విజయ్, ఆయన తల్లిదండ్రులు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జెండాతో పాటు.. పార్టీ గీతాన్ని కూడా ఆవిష్కరించారు. ఎరుపు, పసుపు రంగుల్లో ఉన్న ఈ జెండాపై రెండు ఏనుగులు అటూ, ఇటూ ఉన్నాయి. పార్టీ జెండా, గీతాన్ని ఆవిష్కరించిన దళపతి విజయ్.. పార్టీ శ్రేణులతో కలిసి ప్రతిజ్ఞ చేశారు. తమ పార్టీ విధానం ఇదీ అంటూ చాటిచెప్పారు. 'మన దేశ స్వాతంత్య్రం కోసం పోరాడి ప్రాణత్యాగం చేసిన యోధులను, తమిళ నేల నుంచి వెళ్లి మన హక్కుల కోసం అలుపెరగని పోరాటం చేసిన సైనికులను ఎప్పటికీ స్మరించుకుంటాం. కులం, మతం, ప్రాంతం లింగం పేరుతో జరుగుతున్న వివక్షను మేం తొలగిస్తాం. అందరికీ సమానహక్కులు, అవకాశాల కోసం కృషి చేస్తాం. సమానత్వం అనే సూత్రాన్ని బలంగా సమర్థిస్తాం. వీటి ప్రజలకు అవగాహన కల్పిస్తాం.' అని విజయ్, పార్టీ శ్రేణులు ప్రతిజ్ఞ చేశారు. ఏడాది ఫిబ్రవరిలో దళపతి విజయ్.. తమిళగ వెట్రి కజగం పార్టీని ప్రారంభిస్తున్నట్లు ప్రకించారు. ఆ సందర్భంగా 2026 అసెంబ్లీ ఎన్నికల్లో తప్పకుండా పోటీ చేస్తానని ప్రకటించారు. ఈ క్రమంలోనే ఎన్నికలకు సమాయత్తం అవుతున్న దళపతి.. నేడు తన పార్టీ జెండాను, గీతాన్ని ఆవిష్కరించారు. అయితే, లోక్‌సభ ఎన్నికల్లో ఎవరికీ మద్ధతు ప్రకటించని విజయ.. అసెంబ్లీ ఎన్నికల్లో ఎలాంటి పంథాను అనుసరిస్తారనేది ఇంట్రస్టింగ్‌గా మారింది. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో ఆయన ఒంటరిగా పోటీ చేస్తారా? లేక ఏదైనా పార్టీతో పొత్తు పెట్టుకుని ముందుకెళ్తారా? అనేది ఆసక్తి రేపుతోంది.





## కోరుట్ల శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ఘనంగా ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమాలు

కోరుట్ల ఆగస్టు 22 (ప్రజా మంటలు) :

అతి పురాతన దేవాలయం శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో నూతన ఉప ఆలయాల ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమాలు అంగరంగ వైభవంగా జరిగినాయి. ప్రతిష్ట మహోత్సవాల్లో భాగంగా గురువారం రోజు శ్రీ శ్రీ లక్ష్మీదేవి, విశ్వక్సేన, ఆంజనేయ, రాజగోపుర శిఖర మరియు విమాన వెంకటేశ్వర స్వామి ప్రతిష్టాపన కార్యక్రమాలను వేద బ్రాహ్మణ భాగవతోత్తములు చక్రపాణి మాధవాచార్య చక్రపాణి నరసింహమూర్తి వైదిక నిర్వహణలో వైభవోపేతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా కర్మనః పుణ్యాహవచనం, నిత్యనిధి ఆరాధనలు, స్థాపితా దేవత ఆరాధనలు, మహా కుంభస్థ మూల మంత్ర కళాన్యాసహోవనం, ఆదివాస హోమాలు, స్థాపిత దేవత హవనం, ద్వాదశ కలశనపనం, క్షీరాదివాసం, హారతి, మంత్రపుష్పం కార్యక్రమాలు జరిగాయి. అనంతరం వెంకటేశ్వర స్వామి కళ్యాణం వైభవంగా ఆలయ ప్రధాన అర్చకులు బీర్నంది నర్సింహాచారి పర్యవేక్షణలో ఘనంగా నిర్వహించారు. తదుపరి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమములో కాంగ్రెస్ నాయకులు జువ్వాడి కృష్ణారావు, ఆలయ ఇంచార్జ్ పుప్పాల ప్రభాకర్, దేవాదాయ శాఖ అధికారి ముదం విక్రమ్, జూనియర్ అసిస్టెంట్ నర్సయ్య, కాంగ్రెస్ పట్టణ, మండల అధ్యక్షులు తిరుమల గంగాధర్, కొంతం రాజం, కౌన్సిలర్ పుప్పాల ఉమాదేవి, శీలం జయలక్ష్మి, నాయకులు అన్నం అనిల్, ఆడెపు మధు, అల్లాడి శ్రీనివాస్, యతిరాజం నర్సయ్య భక్తులు పాల్గొన్నారు.

# సంప్రదాయ రీతిలో సంకట హర చతుర్థి

### ఈశాన్య గణపతికి ప్రత్యేక పూజలు

(రామకిష్టయ్య సంగనభట్ల)

ధర్మపురి ఆగస్ట్ 22 (ప్రజా మంటలు) :



కృష్ణ పక్ష చతుర్థిని సంకష్ట హర చతుర్థి అంటారు. వినాయకుని ఆరాధకులు సంకట వినాయక వ్రతం అనేది అత్యంత ప్రాముఖ్యమైన వ్రతంగా భావిస్తారు. ఆ రోజు అంతా ఉపవాసం వుండి సంకట గణేష పూజ సాయంకాలం జరిపి, చంద్రదర్శనం అయినాక వారి ఉపవాసంకు ముగింపు పలికి ఏదన్నా తింటారు. సంకట చతుర్థి ప్రాముఖ్యత భవిష్య పురాణంలోనూ నరసింహ పురాణంలోనూ చెప్పబడింది. సంకట చతుర్థి మహత్యం శ్రీ కృష్ణుడు యుధిష్టరునికి వివరించాడు. సంకట అంటే కష్టములు, ఇబ్బందులు, సమస్యలను హర అంటే హరించేది అని అర్థం.

ఋగ్వేదంలో గణపతి వేదాలు, జ్ఞానములకు, కర్మిష్టులకు, సర్వవ్యాపక భక్తుల ప్రభువని సర్వగణాలకు అధిదేవతని, సర్వాహ్లాదకరుడని, సర్వులకు జ్యేష్టుడని, అధినాయకుడని, ఉత్తమ కీర్తి సంపన్నుడని కీర్తించబడ్డాడు. గణపత్యధర్వ శీర్షోపనిషత్తులో గణపతి సర్వవ్యాప్తమైన పరబ్రహ్మ స్వరూపమని సృష్టి స్థితి లయములకు కారకుడని, సర్వ కార్యములకు సృష్టికి కర్త హర్త అని ఆనందమయుడని చిన్మయుడని, లంబోదరుడని, శూర్ప కర్ణుడు రక్తం గుడిగా అభివర్ణించారు. అటువంటి గణపతి సంకటాలను దూరం చేసేవాడని సంకట హరుడుగా పూజించడం అనాదిగా వస్తున్నదే. సంకటహరుని పూజించడానికి కృష్ణ పక్ష చతుర్థి ప్రసిద్ధి. సంకట హర చతుర్థి గురించి శ్రీకృష్ణుడు, ధర్మ రాజుకు వివరించినట్లు పురాణ కథనం.

**సంకట హర చతుర్థి ప్రత్యేకత**

కృష్ణ పక్ష చతుర్థి సంకష్టహర, సంకటహర చతుర్థి అంటారు. ఈరోజు దినమంతా ఉపవాస ముండి, సాయంత్రం , నిశి పూజ, చంద్రదర్శనానంతరం భోజనాలు చేయడం, నిర్దేశిత ఆచారం. ఇలా చేస్తే సకల కష్టాలు, సంకటాలు తొలగి పోయి, సంకట నాశకుడైన విఘ్న నాయకుని కృపకు పాత్రులు, జన్మరాహిత్యం , మోక్షం సిద్ధించి, సప్త జన్మలు అవసరం లేకనే శాశ్వత గణేశ లోక ప్రాప్తి కలుగనున్నట్లు పురాణాలు వివరిస్తున్నాయి.

**ఈశాన్య గణపతికి ప్రత్యేక పూజలు**

గురు వారం కృష్ణ పక్ష చతుర్థి సందర్భంగా ధర్మపురి క్షేత్రంలో శ్రీలక్ష్మీ నరసింహ స్వామి దేవస్థాన అనుబంధ దేవాలయమైన శ్రీరామ లింగేశ్వర ఆలయ సంబంధిత ఈశాన్య గణపతికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గణపతి ఉపనిషత్తులతో అభిషేకం హారతి మంత్రపుష్పం కార్యక్రమంలు నిర్వహించగా, దేవస్థానం కార్యనిర్వహణాధికారి సంకటాల శ్రీనివాస్ , సూపరింటెండెంట్ కిరణ్ , సీనియర్ అసిస్టెంట్ అలువాల శ్రీనివాస్ , వేదపండితులు పాలెపు ప్రవీణ్ కుమార్, స్థానిక వేదపండితులు మధు రామ శర్మ , అభిషేకం పురోహితులు బొజ్జ సంతోష్ కుమార్ , రాజగోపాల్ ,అర్చకులు విశ్వనాథ శర్మ ,సాయికుమార్ , అధిక సంఖ్యలో భక్తులు గ్రామస్థులు పాల్గొన్నారు.



## ఆంక్షలు లేకుండా రుణమాఫీ చేయాలని బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ధర్మపురి మండలంలో రైతు ధర్నా

ధర్మపురి ఆగస్ట్ 22 (ప్రజా మంటలు) :

ఆంక్షలు లేకుండా రుణమాఫీ చేయాలని బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ధర్మపురి మండలం కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో చేపట్టిన రైతు ధర్నాలో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ పాల్గొన్నారు. ఆయన రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం అనేక హామీలు ఇచ్చి ఒక్క హామీని కూడా నెరవేర్చకుండా మరి ముఖ్యంగా రైతులను మభ్యపెట్టి ఓట్లకోసం అమలు కాని హామీని ఇచ్చి, ఈరోజు ఘోరంగా మోసం చేసిన ఈ కాంగ్రెస్ పార్టీని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని రాష్ట్రంలో ఉన్న రైతాంగం ప్రశ్నిస్తున్నదిని అన్నారు. ఇంకా, ప్రజలు ఓట్లు వేసి అధికారం ఇచ్చిర్రూ.. అదే అబద్దాలు, మోసపూరిత మాటలు, ముఖ్యమంత్రి ఒక మాట, ఉప ముఖ్యమంత్రి ఒక మాట, మంత్రులది ఒక మాట, అధికారులది ఒక మాట, రైతులు గందరగోళ పరిస్థితుల్లో ఉన్నారు, రైతులు రెండు లక్షల రుణమాఫీ చేయమని అడిగిండ్రా.. వంద రోజుల్లో 420 హామీలు పూర్తి చేయాలని ఎవరైన అడిగిండ్రా.. మీరే చెప్పితిరి, కచ్చితంగా డిసెంబర్ 9 నాడు రైతులకు ఏక కాలంలో రుణమాఫీ చేయమని చెప్పింది కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి కాదా..అని ప్రశ్నించారు. 26 లక్షల రైతులకు 2 లక్షల రుణమాఫీ చేసినం అని చేసినం దుమ్ము ధైర్యం ఉంటే రాజీనామా చేయ్ హరిష్ రావు..అని అంటున్నాడు రేవంత్ రెడ్డి.. రాజీనామా చేయాల్సి వస్తే రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేయాలి.. ఎందుకంటే చెప్పిన ఒక్క మాట కూడా కట్టుబడని, అబద్ధాలు చెప్పి నీతిలేని రేవంత్ రెడ్డి రాజీనామా చేయాలి..అధికారంలోకి వచ్చి 8 నెలల్లో యాసంగ పంటకు రైతు బంధు 15 వేల కోట్లు ఇవ్వాలని, కాని ఈ చాతకాని కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ఇవ్వలేదు.ఇంక కెసిఆర్ ను తిడుతున్నారు, కెసిఆర్ కు రేవంత్ రెడ్డికి పోలికనా.. కెసిఆర్ గారు రైతుల కోసమే ఆలోచన, రైతులకోసం పరితపించిండు.. వ్యవసాయ మోటార్లు పెడతా అంటే నా ప్రాణం పోయినా మీటర్ల పెట్టొద్దని కేంద్రానికి తెల్చి చెప్పిండు..

**రైతుల చావులకు కారణం కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం కాదా.?**

ఒక్క సీజన్ కు రైతు భరోసా ఇవ్వాలంటే 34 కోట్లు అవుతుంది.. ఎందుకు ఇవ్వలేదో చెప్పాలి. రైతు భరోసా నిధులను రైతుకు ఇవ్వక వాటిని తిరిగి రుణమాఫీ కి మరల్చి రైతులకు అందించింది రేవంత్ రెడ్డి ప్రభుత్వం.. ఇవే అవి అవే ఇవి.. తప్పుడు లెక్కలతో రుణమాఫీ చేయకుండా మాయ చేస్తున్నారని కొప్పుల ఈశ్వర్ ఆరోపించారు.

## గద్దర్ అవార్డుల కోసం ప్రత్యేక కమిటీ

**- ఛైర్మన్‌గా బి.నర్సింగరావు, వైస్ ఛైర్మన్‌గా దిల్‌రాజు**

హైదరాబాద్ (ప్రజా మంటలు) :

తెలంగాణ ప్రభుత్వం గద్దర్ అవార్డుల కోసం కమిటీని నియమించింది. ఈ మేరకు ఇవాళ కమిటీ సభ్యుల వివరాలను విడుదల చేసింది.తెలుగు సినీ పరిశ్రమకు గద్దర్ పేరుతో అవార్డులు ఇస్తామని ప్రకటించిన ప్రభుత్వం ఆ దిశగా కార్యాచరణ మొదలుపెట్టింది. తెలంగాణ ఫిల్మ్ డెవలప్?మెంట్ కార్పొరేషన్ ఇచ్చిన ప్రతిపాదనలను పరిశీలించిన ప్రభుత్వం, గద్దర్ అవార్డుల విధి విధానాలు, నియమ నిబంధనలు, లోగోను రూపొందించేందుకు సినీ ప్రముఖులతో ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. గద్దర్ అవార్డుల కమిటీకి ప్రముఖ దర్శకులు బి.నర్సింగరావు ఛైర్మన్‌గా వ్యవహరించనుండగా దిల్‌రాజు వైస్ ఛైర్మన్‌గా ఉంటారని ప్రభుత్వం వెల్లడించింది. అలాగే కమిటీ సలహాదారులుగా దర్శకేంద్రుడు రాఘవేందర్ రావు, అందెశ్రీ, తమ్మారెడ్డి భరద్వాజ, దగ్గుబాటి సురేష్ బాబు, చంద్రబోస్, ఆర్.నారాయణమూర్తి, వందేమాతరం శ్రీనివాస్, అల్లాణి శ్రీధర్, సానా యాదిరెడ్డి, హరీశ్ శంకర్, బలగం వేణులతోపాటు ఎఫ్‌డీసీ ఎండీ మెంబర్ కన్వీనర్‌గా కమిటీని ఏర్పాటు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఎఫ్‌డీసీ ఈ కమిటీతో చర్చించి తదుపరి కార్యాచరణ మొదలుపెట్టాలని ప్రభుత్వం ఆదేశించింది.

# రైతుల పైన చిత్తశుద్ధి లేని కాంగ్రెస్ పార్టీ

### మాజీ ఎమ్మెల్యే వోడితల సతీష్ కుమార్

ఎల్కతుర్తి ఆగస్టు 22 (ప్రజా మంటలు) :

రేవంత్ రెడ్డి.. మీకు రైతుల ఆందోళనలు కనపడతలేవ కాంగ్రెస్ మంత్రులు ఎమ్మెల్యేలు కళ్ళకు గంతలు కట్టుకున్నారా! ఇదేనా రుణమాఫీ మీద మీ చిత్తశుద్ధి? ఎన్నికల్లో దొంగ హామీలు ఇచ్చి రైతులను మోసగిస్తారా ! కాంగ్రెస్ ప్రభుత్వం పై మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ విమర్శల వర్షం కురిపించారు. ఎల్కతుర్తి మండల కేంద్రంలోని బస్టాండ్ కూడాలి వద్ద రైతుల తో కలిసి ఆందోళన చేసిన మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్ రుణమాఫీ మీద కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మోసం చేసిందని సగం మందికి కూడా రుణమాఫీ చేయలేదని కాంగ్రెస్ ప్రభుత్వం పై మండిపడ్డారు. రైతులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళనకు దిగారు ప్రభుత్వ తీరుపై నిరసన తెలిపారు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీని నిలబెట్టుకోలేదని దొంగ హామీలతో గద్దెనెక్కిందని సతీష్ కుమార్ మండిపడ్డారు. రుణమాఫీ అమలు కానీ రైతులకు వెంటనే కటాఫ్ తేదీ ప్రకటించాలని డిమాండ్ చేశారు. రుణమాఫీ కానీ రైతులతో భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఆందోళనకు దిగుతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. రైతుల కోసం బిఆర్ఎస్ పార్టీ పోరాటానికి దిగుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పిట్టల మహేందర్ సింగిల్ విండో చైర్మన్ శ్రీపతి రవీందర్ గౌడ్ వైస్ చైర్మన్ మునిగడప శేషగిరి రైల్వే బోర్డు సభ్యులు యేల్సూరి స్వామి మార్కెట్ కమిటీ డైరెక్టర్ తంగెడ మహేందర్ మాజీ ఎంపీపీ మేకల స్వప్న మాజీ వైస్ ఎంపీపీ . తంగెడ నగేష్ మాజీ ఎంపీటీసీల ఫోరమ్ అధ్యక్షుడు కడారి రాజు బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గొల్లె మహేందర్ బిఆర్ఎస్వి నియోజకవర్గ ఉపాధ్యక్షులు గోడిశాల వినయ్ గౌడ్ యూత్ అధ్యక్షులు మహిపాల్ రెడ్డి జాగృతి అధ్యక్షులు విక్రమ్ గౌడ్ మైనారిటీ సెల్ అధ్యక్షులు మదర్ ఎస్సీ సెల్ అధ్యక్షులు సాతూరి శంకర్ వోడితల యువసేన అధ్యక్షులు చిట్టి గౌడ్ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు హింగే భాస్కర్ సీనియర్ నాయకులు గుండా ప్రతాపరెడ్డి మదన్మోహన్రావు సమ్మయ్య కమలాకర్ రావు జడ్సన్ ప్రదీప్ రవీందర్ వెంకన్న కుమారస్వామి రాజేశ్వరరావు నాగేశ్వర్ చంద్రమౌళి బాబు శ్రీనివాస్ ప్రహల్లాద రావు కార్తీక్ కృష్ణ సాయి నరేష్ రైతులు మేరీ మహిళా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నేను ప్రజల మనిషిని..

**- నాకు సెక్యూరిటీ అవసరం లేదు**

**- గన్‌మెన్లను తిరస్కరించిన ఎమ్మెల్సీ కోదండరామ్**

హైదరాబాద్(ప్రజా మంటలు):



ఇటీవల గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీగా ప్రమాణం చేసిన ఆచార్య కోదండరామ్.. తనకు కేటాయించిన సెక్యూరిటీని నిరాకరిచారు. తాను ప్రజల మనిషినని, వ్యక్తిగత భద్రతా సిబ్బంది అవసరం లేదని స్పష్టం చేశారు. సెక్యూరిటీ వల్ల ప్రజలతో సత్సంబంధాలు దెబ్బతినే అవకాశం ఉందన్నారు. ప్రజలు తమ సమస్యలను స్వేచ్ఛగా తనకు తెలియజేసే అవకాశం ఉంటుందన్నారు. భద్రతా సిబ్బంది ఉంటే ప్రజలు తన వద్దకు రాకుండా నిలువరించే ప్రమాదం లేకపోలేదన్నారు.

# 14 గంటల తరువాత కేసు నమోదా?

సమాచారం ఇచ్చి కేసును తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేశారు. ఈ ఘటనలో వాస్తవాలను కప్పిపుచ్చుతున్నారని అనుమానించిన బాధితురాలి సహోద్యోగులు, యువ వైద్యులు వీడియోగ్రఫీకి పట్టుబట్టారు. దీంతో అప్పుడు పోస్ట్‌మార్టంను వీడియో తీశారు‘ అని సీబీఐ కోర్టుకు వివరించింది. సీబీఐ నివేదికను ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డి.వై.చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం పరిశీలించింది. ఈసందర్భంగా కోల్‌కతా పోలీసుల తీరుపై ధర్మాసనం తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేసింది. కేసు నమోదులో లోపాలపై ప్రశ్నల వర్షం కురిపించింది. ‘బాధితురాలు తీవ్ర గాయాలతో అర్ధనగ్న స్థితిలో విగతజీవిగా కన్పించింది. అయినా ఆమెది అసహజ మరణం అని రికార్డుల్లో ఆలస్యంగా నమోదుచేయడం తీవ్ర ఆందోళనకరం. అంతేగాక.. అసహజ మరణం అని నమోదు చేయడానికి ముందే పోస్ట్‌మార్టం నిర్వహించడం ఆశ్చర్యంగా ఉంది. శవపరీక్ష జరిగిన 18 గంటల తర్వాత క్రైమ్ సీన్‌ను సీల్ చేశారెందుకు?‘ అని కోర్టు ప్రశ్నించింది. ఈ కేసులో అసిస్టెంట్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ తీరు అనుమానాస్పదంగా ఉందని ధర్మాసనం పేర్కొంది. ఈ కేసును తొలుత రికార్డుల్లో రాసిన పోలీసు అధికారి తదుపరి విచారణకు కోర్టు ఎదుట హాజరు కావాలని ఆదేశించింది. నిందితుడి వైద్య రిపోర్ట్‌ను కూడా సమర్పించాలని సీబీఐని సూచించింది. కేసు నమోదులో కోల్‌కతా పోలీసులు ప్రదర్శించిన నిర్లక్ష్యంపై సుప్రీంకోర్టు పెదవి విరిచింది. గత 30 ఏళ్లలో ఇలాంటి లోపాలను చూడలేదని ధర్మాసనం వ్యాఖ్యానించింది. ఈ సందర్భంగా పోలీసుల తరఫున న్యాయవాదులపైనా కోర్టు అసహనం వ్యక్తం చేసింది. సోషల్ మీడియా తరహా వాదనలు ఇక్కడ చేయొద్దని హెచ్చరించింది. కోల్‌కతా ట్రైనీ డాక్టర్ హత్యాచార ఘటనపై ఆందోళన చేస్తున్న వైద్యులను విధులకు హాజరుకావాలని సీజేఐ ఆదేశాలు జారీ చేశారు. డ్యూటీ చేస్తూనే ఆందోళన చేస్తున్నామని వైద్యుల సంఘాలు తెలిపాయి. విధులకు హాజరైనప్పటికీ క్యాజువల్ లీవ్ కట్ చేసి వేధిస్తున్నారని ట్రైనీ డాక్టర్లు సుప్రీంకోర్టుకు వెల్లడించారు. మొదట విధులకు హాజరుకావాలని సీజేఐ సూచించారు. నేషనల్ టాస్క్‌ఫోర్స్ లో రెసిడెంట్ డాక్టర్లను కూడా చేర్చాలని ట్రైనీ డాక్టర్లు పేర్కొన్నారు. రెసిడెంట్ డాక్టర్ల సమస్యలను ఎన్‌టీఎఫ్ వింటుందని సీజేఐ భరోసా ఇచ్చారు. కమిటీలో భాగస్వాములుగా ఉండడానికి, కమిటీ ఎదుట వాదన చెప్పడానికి తేడా ఉంటుందని న్యాయవాదులు వెల్లడించారు. కోల్‌కతా డాక్టర్ హత్యాచారం కేసులో సుప్రీంకోర్టుకు సీబీఐ సంచలన రిపోర్ట్‌ను వెలువరించింది. రరేప్, మర్డర్ కేసును కప్పిపుచ్చే ప్రయత్నం చేశారని సీబీఐ తన రిపోర్టులో పేర్కొంది. తల్లిదండ్రులను సైతం తప్పుదారి పట్టించారని తెలిపింది. శవ దహనం తర్వాతే ఎఫ్ఐఆర్ నమోదు చేశారని సీబీఐ పేర్కొంది. ఘటనా స్థలంలో ఆధారాలను ధ్వంసం చేశారని వెల్లడించింది. కోల్‌కతా ట్రైనీ డాక్టర్ హత్యాచార ఘటనపై సీబీఐ స్టేటస్‌కో రిపోర్టును కోర్టుకు సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా అందించారు. సీజేఐ డివై చంద్ర చూడ్ ధర్మాసనం సీబీఐ రిపోర్టును పరిశీలించింది. లోకల్ పోలీసుల నుంచి సేకరించిన సమాచారంతో పాటు సీబీఐ సేకరించిన ఆధారాలను కోర్టుకు సొలిసిటర్ జనరల్ అందించారు. సీబీఐ అందజేసిన సీల్డ్ కవర్ స్టేటస్ రిపోర్ట్‌ను సుప్రీంకోర్టు ధర్మాసనం పరిశీలించింది. ఘటన జరిగిన 5వ రోజు దర్యాప్తు రిపోర్టు తమ చేతికి అందిందని కోర్టుకు సొలిసిటర్ జనరల్ తెలిపారు. అప్పటికే చాలా వరకూ మార్చేశారని వెల్లడించారు. అయితే ప్రతి ఒక్కటీ వీడియోగ్రఫీ జరిగిందని బెంగాల్ ప్రభుత్వం తరుపున కపిల్ సిబల్ తెలిపారు. మృతదేహానికి అంత్యక్రియలు జరిగిన తర్వాత ఎఫ్ఐఆర్ నమోదు చేశారని సొలిసిటర్ జనరల్ తెలిపారు. సీనియర్ డాక్టర్లు, సహచరులు ఒత్తిడి చేయడంతోనే వీడియోగ్రఫీ చేశారన్నారు. అంటే అక్కడ కవర్–అప్ ఏదో జరుగుతుందని వారంతా భావించారని సొలిసిటర్ జనరల్ వెల్లడించారు.

**ఆర్జీ కర్ మాజీ ప్రిన్సిపల్‌కు లై డిటెక్టర్ పరీక్ష**

దిల్లీ: కోల్‌కతా వైద్య విద్యార్థిని కేసులో విచారణ చేస్తోన్న సీబీఐ.. ఆర్జీ కర్ మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్ సందీప్ ఘోష్ తీరుపై దర్యాప్తు చేస్తోంది. ఇందులో భాగంగా ఆయనతో పాటు ఈ కేసుతో సంబంధమున్న నలుగురు వైద్యులకు పాలీగ్రాఫ్ టెస్టు చేయాలని నిర్ణయించింది. ఇందులో భాగంగా సీబీఐ చేసిన విజ్ఞప్తిని కోల్‌కతాలోని ప్రత్యేక కోర్టు అనుమతించింది.ఆర్జీ కర్ మెడికల్ కాలేజీలో వైద్య విద్యార్థినిపై అత్యాచార, హత్య ఘటన చోటుచేసుకున్న రోజు డ్యూటీలో ఉన్న సందీప్ ఘోష్‌తోపాటు మరో నలుగురు వైద్యులను సీబీఐ విచారిస్తోంది. ఈ సమయంలో సందీప్ ఘోష్ పొంతనలేని సమాధానాలు చెప్పినట్లు తెలిసింది. దీంతో ఆయనకు లై–డిటెక్టర్ పరీక్ష నిర్వహించాలని సీబీఐ నిర్ణయించింది. ఇందులో భాగంగానే న్యాయస్థానం అనుమతి పొందిన కేంద్ర దర్యాప్తు సంస్థ.. వీరికి లై డిటెక్టర్ పరీక్షలు చేసేందుకు ఏర్పాట్లు చేస్తోంది.

**సమ్మె విరమించిన ఎయిమ్స్ వైద్యులు**

కోల్‌కతా వైద్య విద్యార్థినికి న్యాయం చేయాలని కోరుతూ దిల్లీ ఎయిమ్స్, ఆర్ఎంఎల్‌తోపాటు ఇతర ప్రభుత్వ ఆసుపత్రుల



వైద్యులు ఆందోళనలు చేపట్టిన విషయం తెలిసిందే.11 రోజులుగా కొనసాగుతున్న ఈ ఆందోళనలు విరమిస్తున్నట్లు ఫెడరేషన్ ఆఫ్ ఆల్ ఇండియా మెడికల్ అసోసియేషన్ ప్రకటించింది. సుప్రీం కోర్టు ఇచ్చిన హామీ, ఆదేశాల మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపింది.దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన కోల్‌కతా వైద్యురాలి హత్యాచార ఘటన పై సుప్రీంకోర్టు గురువారం మరోసారి విచారణ చేపట్టింది. ఈ ఘటనను నిరసిస్తూ గత కొన్ని రోజులుగా ఆందోళన చేస్తున్న వైద్యులు తక్షణమే విధుల్లో చేరాలని సర్వోన్నత న్యాయస్థానం సూచించింది.వైద్యులు పనిచేయకపోతే ప్రజారోగ్య వ్యవస్థ ఎలా నడుస్తుందని ప్రశ్నించిన ధర్మాసనం.. ఆందోళనల కారణంగా పేదలు నష్టపోకూడదని వ్యాఖ్యానించింది. వెంటనే విధుల్లో చేరాలని.. ఆందోళనలు చేపట్టిన వారిపై అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకుండా చూస్తామని హామీ ఇచ్చింది. ఈ క్రమంలోనే దిల్లీ ఎయిమ్స్ వైద్యులు ఆందోళనలు విరమించారు.

## వ్యాసకర్తలకు వినతి

రాజకీయ, ఆర్థిక, సామాజిక అంశాలపై వ్యాసాలు పంపేవారు మీ వ్యాసాలను వీలైనత క్లుప్తంగా, వివరణాత్మకంగా, 350-400 ల పదాలకు పరిమితం అయి ఉండేలా చూడండి. పెద్ద వ్యాసాలను పరిశీలించనడం సాధ్యం కాకపోవచ్చని గ్రహించగలరు. వర్డ్ డాక్యుమెంట్, లేదా ఓపెన్ ఫైల్ లో, ఈ మెయిల్ కు మాత్రమే పంపగలరు.

mantalukathalu@gmail.com

-ఎడిటర్

## రైతు సమస్యల పరిష్కారానికి కమిటీ

**- అన్నదాతల సమస్యలను కమిటీకి తెలపండి**

**- పంజాబ్, హరియాణా ప్రభుత్వాలను కోరిన సుప్రీం**

దిల్లీ (ప్రజామంటలు):
హరియాణాలోని అంబాలా సమీపంలోని శంభూ సరిహద్దు వద్ద ఏర్పాటుచేసిన బారికేడ్లను వారం రోజుల్లోగా తొలగించాలని హైకోర్టు ఇచ్చిన ఆదేశాలను సవాలుచేస్తూ హరియాణా ప్రభుత్వం సుప్రీంలో పిటీషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. తాజాగా దీనిపై విచారణ జరిపిన న్యాయస్థానం రైతుల సమస్యలను సామరస్యంగా పరిష్కరించేందుకు బహుళ కమిటీని ఏర్పాటుచేయనున్నట్లు తెలిపింది. రైతులు ఎదుర్కొంటున్న తాత్కాలిక సమస్యలను ఆ కమిటీకి తెలపాలని పంజాబ్, హరియాణా ప్రభుత్వాలను కోరింది. జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ దీపాంకర్ దత్తా, జస్టిస్ ఉజ్జల్ భూయాన్‌లతో కూడిన ధర్మాసనం ఈమేరకు తెలిపింది. ఆగస్టు 12న అత్యున్నత న్యాయస్థానం ఇచ్చిన ఆదేశాల మేరకు నిరసన తెలుపుతున్న రైతులతో తాము సమావేశం నిర్వహించామని పంజాబ్ ప్రభుత్వం సుప్రీంకు తెలియజేసింది. అంతేకాక, జాతీయరహదారిపై ఏర్పాటుచేసిన బారికేడ్లను పాక్షికంగా తొలగించేందుకు అంగీకరించినట్లు వివరించింది. ఈ ఏడాది ఫిబ్రవరిలో రైతు ఉద్యమం సందర్భంగా 'చలో దిల్లీ'ని అడ్డుకునేందుకు రాష్ట్రప్రభుత్వం బారికేడ్లను ఏర్పాటుచేసిన విషయం తెలిసిందే. అయితే వాటిని వారంలోగా తొలగించాలని పంజాబ్-హరియాణా హైకోర్టు ఆదేశించింది. దీన్ని సవాల్ చేస్తూ హరియాణా ప్రభుత్వం సుప్రీంకోర్టులో పిటీషన్ దాఖలు చేసింది.



# జమ్మూ కశ్మీర్ ఎన్నికల్లో పొత్తుపొడుపులు

**- ఎన్‌సీతో ముందస్తు పొత్తుకు కాంగ్రెస్ సిద్ధం**

**- ప్రకటించిన మల్లికార్జున ఖర్గే , రాహుల్**

శ్రీనగర్ (ప్రజామంటలు):
జమ్మూకశ్మీర్‌లో వచ్చే నెలలో జరగనున్న ఎన్నికల్లో పొత్తులకు తాము సానుకూలంగా ఉన్నట్లు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే పేర్కొన్నారు. అగ్రనేత రాహుల్ కూడా ఇదే అభిప్రాయాన్ని వెల్లడించారు. రాహుల్ మాట్లాడుతూ భాజపా ప్రజలకు బూటకపు వాగ్దానాలు చేస్తుందని పేర్కొన్నారు. నేడు మల్లికార్జున ఖర్గే, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీతో కలిసి పార్టీ కార్యకర్తలతో మాట్లాడి అందరి అభిప్రాయాలను సేకరించారు."ఎన్నికల ప్రకటన వెలువడిన తర్వాత ఏర్పాటుచేసిన తొలి సమావేశం ఇదే. ఎన్నికలు, పొత్తుల కోసం స్థానిక కార్యకర్తల అభిప్రాయాలు తెలుసుకొనేందుకు ఈ సమావేశం ఏర్పాటుచేశాం. రాహుల్ గాంధీ నాయకత్వంలో జమ్మూకశ్మీర్‌కు రాష్ట్ర హోదాను పునరుద్ధరించేందుకు యత్నిస్తాం. ఆ దిశగా ప్రయతాలు చేస్తామని మేం హామీ ఇస్తున్నాం. ఇక ఇతర పార్టీలతో కలిసి ఎన్నికల బరిలో దిగేందుకు రాహుల్ కూడా ఆసక్తిగా ఉన్నారు" అని ఖర్గే వెల్లడించారు. లోక్‌సభ ఎన్నికల తర్వాత భాజపా కూడా ఆందోళనలో ఉందని ఖర్గే అభిప్రాయపడ్డారు. దీంతో కొన్ని బిల్లులను పాస్ చేయడంలో అప్రమత్తంగా ఉండటమో.. వాటిని వాపస్ తీసుకోవడమో లేదా జేపీసీకి పంపడమో చేస్తోందని వెల్లడించారు. రైతు చట్టాలు వంటి బిల్లులను పాస్ చేసేందుకు భాజపా తమ మెజార్టీని వాడుకొందని పేర్కొన్నారు. ఇక గత ఎన్నికల ముందు చేసిన ఒక్క హామీని కూడా భాజపా పూర్తి చేయలేదని ఆయన ఆరోపించారు. మరోవైపు నేషనల్ కాన్ఫరెన్స్ నాయకుడు ఫరూఖ్ అబ్దుల్లా కూడా తమ పార్టీ కాంగ్రెస్‌తో పొత్తు పెట్టుకొంటుందని వెల్లడించారు. ఇప్పటికే ఇరు పార్టీలు ప్రాథమిక స్థాయిలో అంగీకారానికి వచ్చాయన్నారు. సీట్ల సర్దుబాటుపై చర్చలు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. కాంగ్రెస్-ఎన్‌సీ నాయకులు బుధవారం అర్ధరాత్రి వరకు చర్చలు జరిపారు. కశ్మీర్ లోయలో కాంగ్రెస్ 12 సీట్లలో, జమ్మూలో ఎన్‌సీ 12 సీట్లలో నిలబడేందుకు అంగీకారం కుదిరినట్లు తెలుస్తోంది.

# శాంతి స్థాపనకు మద్దతిస్తాం

**- పశ్చిమాసియాలో సంక్షోభాలు ఆందోళనకరం**

**- యుద్ధక్షేత్రంలో సమస్యకు పరిష్కారం లభించదు**

**- పోలండ్ ప్రధాని డొనాల్డ్ టస్క్‌తో భేటీలో ప్రధాని మోడీ**



వార్సా (ప్రజామంటలు):
ఉక్రెయిన్‌తో పాటు పశ్చిమాసియాలో కొనసాగుతున్న సంక్షోభాలు తీవ్ర ఆందోళనకరమని భారత ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. యుద్ధక్షేత్రంలో సమస్యకు పరిష్కారం లభించదన్న ఆయన.. చర్చలు, సంప్రదింపుల ద్వారా ఈ ప్రాంతాల్లో సాధ్యమైనంత త్వరగా శాంతి, స్థిరత్వం పునరుద్ధరణకు తాము మద్దతు తెలుపుతామన్నారు. పోలండ్ ప్రధాని డొనాల్డ్ టస్క్‌తో భేటీ అయిన తర్వాత మీడియాకు విడుదల చేసిన సంయుక్త ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు. ఉక్రెయిన్, పశ్చిమాసియాలో కొనసాగుతున్న యుద్ధాలు మనందరికీ తీవ్ర ఆందోళనకరం. యుద్ధక్షేత్రంలో ఏ సమస్యకు పరిష్కారం దొరకదని భారత్ బలంగా విశ్వసిస్తుంది. ఏ సంక్షోభంలోనైనా సామాన్యులు ప్రాణాలు కోల్పోవడం యావత్ మానవాళికే అతిపెద్ద సవాల్. చర్చలు, దౌత్యంతోనే శాంతి, స్థిరత్వానికి మేం మద్దతిస్తాం. ఇందుకోసం మిత్రదేశాలతో కలిసి అన్నిరకాల మద్దతు ఇచ్చేందుకు భారత్ సిద్ధంగా ఉంది' అని ప్రధాని మోదీ పేర్కొన్నారు. రెండు రోజుల పర్యటనలో భాగంగా పోలండ్ వెళ్లిన ప్రధాని మోదీ ఆ దేశ ప్రధాని డొనాల్డ్ టస్క్‌తో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ద్వైపాక్షిక సంబంధాలను మరింత బలోపేతం చేయడంపై చర్చించామని.. ఇరుదేశాలు తమ సంబంధాలను వ్యూహాత్మక భాగస్వామ్యంగా మార్చుకోవాలని నిర్ణయించుకున్నామన్నారు. రష్యా దండయాత్ర సమయంలో భారత విద్యార్థుల తరలింపునకు పోలండ్ ఎంతో సహకరించిందని, అందుకు కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు చెప్పారు. అంతకుముందు అక్కడి ప్రధానమంత్రి కార్యాలయం 'ఛాన్సలరీ'లో ప్రధాని మోదీకి ఘనస్వాగతం లభించింది. 'భారత్-పోలండ్ భాగస్వామ్యంలో సరికొత్త మైలురాయి. వార్సాలోని ఫెడరల్ ఛాన్సలరీలో భారత ప్రధానికి పోలండ్ ప్రధాని డొనాల్డ్ టస్క్ ఘనస్వాగతం పలికారు. 45 ఏళ్ల అనంతరం భారత ప్రధాని పోలండ్‌లో చేపట్టిన ఈ పర్యటన ఇరుదేశాల భాగస్వామ్యానికి సరికొత్త ఊపునిస్తుంది' అని భారత విదేశాంగశాఖ అధికార ప్రతినిధి రణ్‌ధీర్ జైశ్వాల్ పేర్కొన్నారు. ఈ విషయంపై పోలండ్ ప్రధాని టస్క్ స్పందిస్తూ.. ' చివరకు, 45ఏళ్ల అనంతరం.. భారత ప్రధానిని వార్సాలో చూడటం సంతోషంగా ఉంది' అని ఎక్స్‌లో పోస్టు చేశారు. భేటీలో భాగంగా పలు అంశాలపై ఇరువురు చర్చలు జరిపారు. ఆ తర్వాత పోలండ్ అధ్యక్షుడు ఆండ్రెజ్ సెబాస్టియన్ దుడాతోనూ మోదీ భేటీ కానున్నారు. ప్రధాని మోదీ పోలండ్ పర్యటనలో భాగంగా భారత విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్.. ఆ దేశ విదేశీ వ్యవహారాల మంత్రి రాడోస్లావ్ సికోర్స్కీతో భేటీ అయ్యారు. ఉక్రెయిన్ సంక్షోభం, ఇండో-పసిఫిక్‌లో ద్వైపాక్షిక సహకారంపై చర్చించినట్లు ఎస్.జైశంకర్ పేర్కొన్నారు.

# వివాదాస్పదంగా మోడీ నిర్ణయాలు !

దేశవ్యాప్తంగా విపక్షాలు మోడీకి వ్యతిరేకంగా ఏ చిన్న అవకాశం వచ్చినా పోరాటానికి దిగుతున్నాయి. ఈ క్రమంలోనే దేశవ్యాప్తంగా గురువారం హిండెన్ బర్గ్ వెల్లడించిన నివేదికపై చర్యలకు కాంగ్రెస్ ఆందోళనకు దిగింది. ఆదానీ వ్యవహారంపై చర్చించాలని, జెపిసి వేయాలని పట్టుబడుతోంది. పార్లమెంట్ సమావేశాలు ముగిశాయో లేదో, ఆగస్టు 10న అదానీ స్టాక్ మార్కెట్ వ్యవహారంలో హిండెన్ బర్గ్ నివేదిక వెల్లడించిన తాజా అంశాలతో ప్రతిపక్షాలు మరింత రెచ్చిపోయాయి. అదానీ గ్రూప్ సంస్థలు తమ షేర్లను కృత్రిమంగా పెంచేందుకు ఉపయోగించిన విదేశీ నిధుల్లో సెబి చైర్మన్, ఆమె భర్తకు వాటాలు ఉన్నాయని వచ్చిన ఆరోపణల ఆధారంగా కాంగ్రెస్ దేశవ్యాప్త నిరసనలకు కాంగ్రెస్ పిలుపునిచ్చింది. ఈ ఆరోపణలపై జేపీసీ ఏర్పాటుకు డిమాండ్ చేసింది. అదే సమయంలో కులజనగణన. రిజర్వేషన్లపై కార్యాచరణ ప్రణాళికను ప్రకటించింది. మరో మూడు నెలల్లో జరగనున్న హర్యానా, మహారాష్ట్ర, జార్ఖండ్ ఎన్నికల నేపథ్యంలో ప్రతిపక్షాలు కమలనాథులను చీకాకు పెట్టేందుకు ఏ అవకాశాన్నీ వదులుకోకూడదని నిర్ణయించాయి. వీటిలో ఒక్క విషయంలో మాత్రం మోడీ వెనక్కి తగ్గారు. మూడోసారి అధికారంలోకి వచ్చిన తరవాత కూడా దూకుడు రాజకీయాలు మొదలు పెట్టినన మోడీ ఏకపక్ష నిర్ణయాలతో సాగుతున్నారు. దీంతో ఇప్పుడు ఒక్క విషయంలో మాత్రం వెనక్కి తగ్గక తప్పలేదు. అదికూడా సొంత ఎన్‌డిఎ పక్షాల నుంచి వచ్చిన వ్యతిరేకత వల్లనే అని గ్రహించాలి. విపక్ష కాంగ్రెస్ వ్యతిరేకించినా పెద్దగా పట్టించుకోలేదు. కానీ సొంత పక్షాల నుంచి వ్యతిరేకత రావడంతో మోడీ తన నిర్ణయాన్ని మార్చుకున్నారు. రాజకీయాల్లో అదును చూసుకుని ఎదురు దాడులు చేయడం మాత్రమే కాదు, అవసరమైనప్పుడు వెనక్కు తగ్గడం కూడా అవసరం. మోడీ ఇప్పుడు ఈ విధానం అవలంబించినా.. నమ్మడానికి లేదు. ఎందుకంటే పదేళ్లుగా మోడీ ఎదురులేకుండా రాజ్యమే లారు. కేంద్ర మంత్రిత్వ శాఖల్లో మధ్యస్థాయి పోస్టుల్లో సివిల్ సర్వీసు అధికారులను కాకుండా బయటి నుంచి వ్యక్తులను నియమించేందుకు యుపిఎస్‌సి ప్రకటన విడుదల చేసిన మూడు రోజుల్లోనే మోదీ సర్కార్ తన నిర్ణయాన్ని మార్చుకుంది. దాదాపు 45 జాయింట్ సెక్రటరీలు, డైరెక్టర్లు, డిప్యూటీ డైరెక్టర్లను నియమించేందుకు యుపిఎస్‌సి ప్రకటన చేసిన వెంటనే కాంగ్రెస్‌తో పాటు బీజేపీ మిత్రపక్షాలు కూడా విరుచుకుపడడంతో వెనక్కి తగగ్ని పరిస్థితి ఏర్పడింది. ఈ నిర్ణయం రాజ్యాంగం కల్పించిన దళితులు, ఓబీసీలు, ఆదివాసీల రిజర్వేషన్లకు వ్యతిరేకమని లోక్‌సభలో ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ తీవ్రంగా విమర్శించారు. బయటి వ్యక్తులను నియమించడం యుపిఎస్‌సి పరీక్షలకు సిద్ధమవుతున్న ప్రతిభావంతులైన యువకుల హక్కులను దోపిడీ చేయడమేనని, అణగారిన వర్గాలకు సామాజిక న్యాయం లభించకుండా చేసేందుకే ఈ నియామకాలు చేస్తున్నారని రాహుల్ ధ్వజమెత్తారు. ఎన్డీఏ మిత్రపక్షాలు జనతాదళ్ (యు), లోక్ జనశక్తి (రాంవిలాస్) కూడా ఈ నిర్ణయాన్ని వెనక్కు తీసుకొమ్మని కోరాయి. అయితే టిడిపి లాంటి పార్టీలు దీనిని పట్టించుకోలేదు. చంద్రబాబు ఏ విషయంలోనూ ఇప్పుడు మోడీని విమర్శించదల్చు కున్నట్లుగా లేదు. అందుకే జిఎస్టీపైనా కూడా నోరు మెదపడం లేదు. మోడీ దృష్టిలో అనుంగు శిష్యుడుగా ఉండాలని కోరుకుంటున్నట్లుగా ఉంది. ఈ క్రమంలో మోడీ కాంగ్రెస్‌తో పాటు, సొంత కూటమి నేతలు కొందరు నిలదీయడంతో వెనక్కి తగ్గారు. రాజ్యాంగంలో పొందుపరిచిన సామాజిక న్యాయానికి అనుగుణం గా నియామకాలు జరగాలని అభిలషిస్తు న్నందువల్ల బయటినుంచి వ్యక్తుల నియామకానికి సంబంధించి ప్రకటన వెనక్కు తీసుకోవాలని కేంద్రమంత్రి జితేందర్ సింగ్ యుపిఎస్‌సి చైర్మన్‌కు లేఖ రాశారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ మోడీ ఆదేఆల మేరకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు కూడా కేంద్రమంత్రి ప్రకటించారు. మోదీ అధికారంలోకి వచ్చిన తర్వాత భూసేకరణ బిల్లు, సాగు చట్టాలు, డేటా సంరక్షణ బిల్లు, బ్రాడ్ కాస్ట్ బిల్లుతో పాటు పలు నిర్ణయాలను వెనక్కు తీసుకోవల్సి వచ్చింది. బయటి వ్యక్తులను నియమించాలన్న విషయాన్ని కాంగ్రెస్ హయాంలో కూడా పరిశీలించారని, మోదీ ప్రభుత్వ నిర్ణయం సరైనదేనని బీజేపీ ఐటీ సెల్ కన్వీనర్ అమిత్ మాలవీయ రాహుల్‌ను విమర్శించిన రెండు రోజులకే ఆ నిర్ణయాన్ని వెనక్కు తీసుకోవడం గమనార్హం. త్వరలో ఎన్నికలు జరుగనున్న హర్యానాలో తమ విజయానికి ఓబీసీలు, దళితులపై పూర్తిగా ఆధారపడుతున్న బీజేపీ రాహుల్ విమర్శతో వెంటనే వెనక్కు తగ్గాల్సి వచ్చింద నడంలో సందేహం లేదు. అంతేగాకుండా ఏకపక్ష నిర్ణయాలు తీసుకున్నా మిత్రులకు కోపం వస్తుందన్న భయం కూడా కొద్దిగా ఉండివుంటుంది. దేశంలో మాత్రమే కాదు, మోదీ ప్రభుత్వం అంతర్జాతీయంగా సవాళ్లు ఎదుర్కోవల్సి వస్తున్నది. బంగ్లాదేశ్‌లో తిరుగుబాటు తర్వాత ఆ దేశ ప్రధానమంత్రి హసీనాకు ఆశ్రయం కల్పించడం భారత్‌కు సమస్యాత్మకంగా పరిణమించింది. ఆమెను ఏ దేశానికి పంపించాలో తెలియక మనం సతమతమవుతుండగా యుద్ధ నేరాల క్రింద ఆమెను విచారించేందుకు బంగ్లా తిరిగి పంపాలని ఆ దేశం నుంచి డిమాండ్ వస్తోంది. ఇక అమెరికాలో అత్యంత కీలకమైన నాటో శిఖరాగ్ర సమావేశం జరుగుతున్న సమయంలోనే మోదీ రష్యాలో రెండు రోజులు పర్యటించి పుతిన్‌ను కౌగలించుకోవడం తీవ్ర విమర్శలకు దారి తీసింది. ఉక్రెయిన్‌పై రష్యా దాడి ప్రధానాం శంగా నాటో సమావేశాన్ని ఏర్పాటు చేస్తున్న తరుణంలో మోదీ తన రష్యా పర్యటనను వాయిదా వేసుకోవాలని అమెరికా కోరినప్పటికీ ఆయన తన నిర్ణయాన్ని మార్చుకోలేదు. మోదీ పుతిన్‌ను గాఢంగా కౌగలించు ఒకున్న దృశ్యాలు విడుదలైన తర్వాత ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్ స్కీ కూడా తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. మొత్తంగా దేశీయంగా పలు ప్రజా సంక్షేమ నిర్ణయాలు తీసుకుంటే తప్ప మోడీ పట్ల మళ్లీ ఆదరణ పెరగదు. ఇదేవిధంగా మొండిగా పోతే మాత్రం మోడీ త్వరలోనే సమస్యలు ఎదుర్కోక తప్పదు.

## హసీనా దౌత్య పాస్‌పోర్టు రద్దు - బంగ్లాదేశ్ ప్రభుత్వం నిర్ణయం

ఢాకా (ప్రజామంటలు): మాజీ ప్రధాని షేక్ హసీనా కు బంగ్లాదేశ్ ప్రభుత్వం షాక్ ఇచ్చింది. ఆమె దౌత్య పాస్‌పోర్టును రద్దు చేస్తూ నిర్ణయం తీసుకుంది. హసీనా హయాంలో ఎంపీలకు జారీ చేసిన ఈ దౌత్య పాస్‌పోర్టులను రద్దు చేసినట్లు బంగ్లా హోం మంత్రిత్వ శాఖ వెల్లడించింది. ఈ పాస్‌పోర్టు ఉన్నవారు కొన్ని నిర్దిష్ట దేశాలు వీసా లేకుండా ప్రయాణించే వీలు ఉంటుంది. రిజర్వేషన్లపై విద్యార్థుల నిరసనలు హింసాత్మకంగా మారడంతో.. ప్రధానిగా ఉన్న షేక్‌హసీనా పదవి నుంచి వైదొలిగిన విషయం తెలిసిందే. ఆగస్టు 5 నుంచి ఆమె భారత్‌లో ఆశ్రయం పొందుతున్నారు. మరోవైపు దేశాధ్యక్షుడు పార్లమెంటును రద్దు చేశారు. తాత్కాలిక పరిపాలన యంత్రాంగానికి యూనస్ సారథిగా నియమితులయ్యారు. ఈ ప్రభుత్వమే పాస్‌పోర్టులను రద్దు చేస్తూ నిర్ణయం తీసుకుంది. దాంతో ఆమెకు దౌత్యపరంగా ఉన్న అన్ని వెసులుబాట్లు లేకుండాపోతాయి. ఆ పాస్‌పోర్టు వల్లే ఆమె బంగ్లాదేశ్ నుంచి భారత్‌కు వచ్చి ఆశ్రయం పొందుతున్నారు. హసీనా పాలనపై తీవ్ర నిరసన వ్యక్తంచేసిన విద్యార్థి సంఘాలు ఆమె భారత్‌లో ఉండటాన్ని వ్యతిరేకిస్తున్నారు. ఇదిలాఉంటే.. హసీనాను చట్టబద్ధంగా తమ దేశానికి అప్పగించాలంటూ బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ (బీఎన్‌పీ) భారత ప్రభుత్వాన్ని డిమాండు చేసిన సంగతి తెలిసిందే. బంగ్లాలో చోటుచేసుకున్న హింసాకాండకు సంబంధించి హసీనాపై హత్య అభియోగాలు సహా పలు కేసులు నమోదయ్యాయి. ఈ విషయంలో విచారణ జరిపేందుకు హసీనాను తమ దేశానికి అప్పగించాలని తాజాగా బీఎన్‌పీ సెక్రటరీ జనరల్ మీర్జా ఫఖ్రుల్ ఇస్లామ్ ఆలంగిర్ డిమాండు చేశారు."మన పొరుగుదేశం ఆమెకు ఆశ్రయం కల్పించడం విచారకరం.

## నిజాం వ్యతిరేక పోరాట యోధుడు కందిబండ రంగారావు



కందిబండ రంగారావు

**ఆగస్టు 23..కందిబండ రంగారావు వర్థంతి**



రామ కిష్టయ్య సంగన భట్ల
9440595494

కందిబండ రంగారావు నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా తీవ్ర పోరాటం చేసిన కరుడుగట్టిన స్వాతంత్ర్య సమర యోధుడు. ఖమ్మం జిల్లా లోని వైరా మండలం, సిరిపురం (కనకగిరి) గ్రామంలో 1907, సెప్టెంబర్ 26న రంగారావు జన్మించారు. చేయని హత్యకు మరణ శిక్ష విధించబడి, మృత్యువు అంచుల్లోకి వెళ్లి చివరి క్షణంలో, అదృష్ట వశాత్తూ, తల రాత మార్చబడి, తిరిగి స్వేచ్ఛా వాయువులు పేల్చిన అరుదైన స్వాతంత్ర్య సమర యోధుడు కందిబండ రంగారావు. నిజాం పాలనలో ఒక ముస్లిం హత్య కేసులో ఇరుక్కున్న ఆయనకు ఉరిశిక్ష పడే ప్రమాదం నుంచి మరొక ముస్లిం అది కూడా ఒక యువతి, హతుని భార్య మానవత్వంతో సాక్ష్యం చెప్పి, ప్రాణ భిక్ష పెట్టిన అరుదైన సంఘటన ప్రత్యేకంగా చెప్పుకోదగ్గ విశేషం.

రంగారావు 1927లో నిజాం కళాశాల నుండి బి.ఏ. డిగ్రీ పూర్తిచేశారు. అలా రంగారావు ఖమ్మం జిల్లాలో ప్రప్రథమ పట్ట భద్రుడుగా గుర్తింపు పొందారు. ప్రజాసేవ చేయాలని భావించి, అందుకు అనువైనదిగా ఎంచి సిరిపురం గ్రామంలోనే స్థిరపడ్డారు. వంశపారం పర్యంగా వస్తున్న గ్రామాధికారి వృత్తిలో, గ్రామ కరణంగా అధికారిక విధులను నిర్వర్తిస్తూండే వారు. గ్రామ సర్పంచ్‌గా వైరా పంచాయతీ సమితి ఉపాధ్యక్షులుగా, తెలంగాణ గ్రామాధికారుల సంఘం అధ్యక్షులుగా ఆయన పనిచేసారు.

1969లో ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో రంగారావు మాత్రమే కాదు. ఆయనతో పాటు కుటుంబ సభ్యులంతా పాల్గొని పోలీసుల లాఠీ దెబ్బలు తినటమే కాకుండా జైలు శిక్షలను కూడా అను భవించారు.

నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా రంగారావు తీవ్ర పోరాటం చేసారు. ఆ సమయంలో ఉప్పల మడక గ్రామానికి చెందిన ఇబ్రహీం అనే ముస్లిం వ్యక్తిని హత్య చేసారనే ఆరోపణ చోటు చేసుకుంది. అందుకు ఆయన అరెస్టయ్యారు. నేరం చేశారని ఆఖరుకు రంగారావును ఉరికూడా తీస్తారని వార్త దావానంలా వ్యాపించింది. ఆ వార్తను నమ్మిన ఆయన కుటుంబ సభ్యులు చేసేది లేక, ఉరి శిక్ష ఖాయమని నమ్మి, అంత్య క్రియలకు కూడా సిద్ధపడ్డారు. ఆయన పార్థివ శరీరాన్ని తీసుకొద్దామని వరంగల్ సెంట్రల్ జైలుకు వెళ్లినప్పుడు ఆయనను ఉరి తీయ లేదని, ఆయన బ్రతికే ఉన్నారని తెలిసింది. ఉరి తీయడానికి తీసుకెళ్లే ముందు నిజాం ప్రభుత్వంలో హోంశాఖ కార్య దర్శిగా పనిచేస్తున్న ఆయన క్లాస్‌మేట్ డా.అహ్మద్ తన మిత్రుడిని ఉరి తీయ కుండా అడ్డుకున్నట్టు తెలుసు కుని సంతోషించారు. హత్య కేసులో, విచారణలో హతుని భార్య తన భర్తను రంగారావు హత్య చేయ లేదని సాక్ష్యం ఇవ్వడంతో బతికి బయట పడ్డారు. ఆరునెలల తర్వాత వరంగల్ సెంట్రల్ జైలు నుండి రంగారావు విడుదల అయినారు. రంగారావు తన స్వగ్రామమైన సిరిపురంలో 1987, ఆగస్టు 23వ తేదీన మరణించారు.



జగిత్యాల బ్రాహ్మణ వీధి హరిహరాలయంలో శ్రావణమాస అభిషేక కార్యక్రమాలు కొనసాగుతుండగా గురువారం ఉదయం పరమ శివునికి పంచామృతాలతో అభిషేకం తో పాటు వివిధ రకాల కూరగాయలతో భోళా శంకరుని అలంకరించారు భక్తులు విశేష సంఖ్యలో పాల్గొని మూలమూర్తిని దర్శించుకున్నారు విచ్చేసిన భక్తులకు తీర్థప్రసాద వితరణ ఆశీర్వచనం చేశారు.

# రోగులకు మెరుగైన వైద్య సేవలు, నాణ్యమైన ఆహారం అందించాలి

## జిల్లాలో క్షేత్రస్థాయిలో ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రుల ఆకస్మిక తనిఖీ

### కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



**జనగామ ఆగస్ట్ 22 (ప్రజామంటలు):** రోగులకు మెరుగైన వైద్య సేవలు, నాణ్యమైన ఆహారం అందించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ వైద్యులకు సూచించారు. జిల్లాకేంద్రంలోని కోర్టు వద్ద గల ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని, చంపక్ హిల్స్ వద్ద గల మాతా, శిశు ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ క్షేత్రస్థాయిలో సందర్శించి, ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఓపీ బ్లాక్ ను పరిశీలించి, ఓపీ సేవలను మరింతగా పెంచాలన్నారు. డెంగ్యూ, మలేరియా, విష జ్వరాలు, ల్యాబ్ టెస్టుల వివరాల రిజిస్టర్లను తనిఖీ చేశారు. ప్రస్తుతం జిల్లాలో (16) డెంగ్యూ కేసులు నమోదయ్యాయని, వారికి మెరుగైన చికిత్స అందిస్తున్నామని, డెంగ్యూ, వైరల్ ఫీవర్ కేసులకు ప్రత్యేక వార్డులను ఏర్పాటు చేసి, ఐసోలేషన్ లో ఉంచాలని, వైద్యులు, నర్సులు, సిబ్బంది మూడు షిఫ్టుల వారీగా పని చేయాలని, అలాగే ఈ కేసులను సులభంగా గుర్తించేందుకు గాను ఎమర్జెన్సీ నిమిత్తం కలర్ కోడ్ ను ఏర్పాటు చేయాలని, రోగులకు ప్రత్యేకమైన, నాణ్యమైన, శుచికరమైన భోజనాన్ని అందించాలని, రోగులకు అందించే ఆహారం పట్ల నిర్లక్ష్యం తగదని, వారికి సరైన టెస్టులు, ట్రీట్మెంట్, మందులు సమయానుగుణంగా ఇవ్వాలని ఆదేశించారు. ఆసుపత్రి వైద్యులు, నర్సులు, సిబ్బంది సమయపాలన తప్పనిసరిగా పాటించాలని, సీజనల్ వ్యాధులపై ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని, ప్రజలకు వ్యాధుల పట్ల అవగాహన కల్పించాలని, వారికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా తగిన జాగ్రత్త చర్యలు చేపట్టాలని, ఆసుపత్రుల్లో సరిపడా అన్ని వసతులు, వైద్య పరికరాలు, ఔషధ నిల్వలు ఉండేలా చూసుకోవాలన్నారు. విధుల్లో అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అదే విధంగా ఆసుపత్రిలో అందిస్తున్న వైద్యం గురించి రోగులను అడిగి తెలుసుకున్నారు. అలాగే వారితో మాట్లాడారు. వానాకాలం దృష్ట్యా ఆరోగ్యం పట్ల ఎంతమాత్రం అశ్రద్ధ వహించరాదని, జ్వరం, దగ్గు, జలుబు లక్షణాలు కనిపిస్తే వెంటనే ఆసుపత్రికి వెళ్లి సరైన రక్త పరీక్షలు చేయించుకోవాలని, అందుకు తగ్గట్లుగా చికిత్స తీసుకోవాలని సూచించారు. అలాగే ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఇంట్లో ఎక్కడా కూడా నీరు నిల్వకుండా, చెత్తను ప్రతి రోజూ ప్రభుత్వ తడి, పొడి చెత్త వాహనాల్లో పారవేయాలని తెలిపారు. అనంతరం జిల్లా కేంద్రంలోని రెండు ప్రైవేటు ఆసుపత్రులు (వారాహి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ %ట% ఎస్ఎస్కే హాస్పిటల్) లను సందర్శించి, ఆకస్మిక తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని వైద్యులు, సిబ్బంది డీఆర్ఏ (డిస్ట్రిక్ట్ రిజిస్ట్రేషన్ అథారిటీ) ప్రకారం నియమ నిబంధనలు కచ్చితంగా పాటించాలని, ప్రతిరోజూ అందుబాటులో ఉండే వైద్యుల పేర్లను బోర్డుపై ప్రదర్శించాలని, అలాగే టెస్టుల పేరుతో ఆసుపత్రికి వచ్చే రోగుల నుంచి అడ్డగోలుగా పైసలు వసూలు చేయరాదని, అలా చేస్తే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. అదే విధంగా ప్రజలకు తెలిసే విధంగా ఆసుపత్రిలో అందించే వివిధ వైద్య సేవల వివరాలను, క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ (సీఈఏ) కింద టెస్టుల ఛార్జీల వివరాలను బోర్డుపై ప్రదర్శించాలని ఆదేశించారు. వైద్యులు ప్రతిరోజూ రోగులకు అందుబాటులో ఉండాలని తెలిపారు. ఈ తనిఖీలో కలెక్టర్ వెంట ఇంఛార్జి డీఎంహెచ్ఓ రవీందర్ గౌడ్, వైద్యులు, నర్సులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# వ్యాధులు ప్రబలకుండా తక్షణ చర్యలు తీసుకోవాలి



**జనగామ ఆగస్ట్ 22 (ప్రజామంటలు) :** సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పారిశుధ్యం మెరుగుకు చర్యలు తీసుకోవాలని, డెంగ్యూ జ్వరాలు ఉన్నచోట వైద్య పరీక్షలు చేయించాలని అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పింకేశ్ కుమార్ అధికారులను ఆదేశించారు. గురువారం అదనపు కలెక్టర్ మున్సిపాలిటీ పరిధిలోని ధర్మకంచ లో ఉన్న అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ను వైద్యాధికారితో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.... నిరంతరం అప్రమత్తంగా ఉండాలని, సిబ్బందిని మందులను అందుబాటులో అందుబాటులో ఉంచుకోవాలన్నారు. రికార్డ్ లను సమర్థవంతంగా నిర్వహించాలని, ఔట్ పేషంట్ ల సంఖ్య నమోదును పెంచాలన్నారు. ఆవరణ ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచాలన్నారు. అనంతరం మినిస్టేడియం సందర్శించి ఇండోర్ స్టేడియంలో ఖేలో ఇండియా నిర్వహణ కొరకు కల్పించనున్న సౌకర్యాలను జిల్లా యువజన క్రీడల అధికారి తో కలిసి పర్యవేక్షించారు. అదనపు కలెక్టర్ వెంట జిల్లా యువజన క్రీడల అధికారి వెంకట రెడ్డి, వైద్యాధికారి, సిబ్బంది, యువజన క్రీడల శాఖ సిబ్బంది రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# క్షత్రియులకు భవన నిర్మాణ స్థలాన్ని కేటాయించాలి 18న ముఖ్యమంత్రికి అభినందన సభ క్షత్రియ సేవా సమితి

**ఖైరతాబాద్ ఆగస్ట్ 22 (ప్రజామంటలు) :** క్షత్రియ కులస్తులకు భవన నిర్మాణం కోసం హైదరాబాద్ నగరంలో స్థలాన్ని కేటాయించాలని క్షత్రియ సేవా సమితి రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు బుధవారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్ ల ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంల సేవా సమితి అధ్యక్షుడు పర్చోర్ల నాగరాజు మాట్లాడుతూ.... 1961 సంవత్సరంలో క్షత్రియ సేవా సమితి ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రతి సంవత్సరం సేవా దృక్పథంతో పేదలకు, విద్యార్థులకు, అన్ని వర్గాల ప్రజలకు సహాయం అందిస్తున్నట్టు తెలియజేశారు. క్షత్రియ సామాజిక వర్గంలో 70 శాతం పేదలు ఉన్నారు అని, వారి అభ్యున్నతి కొరకు రెండు తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలతో కలిసి తాము పని చేస్తున్నామని అన్నారు. దీనిలో భాగంగానే తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కలిసి తమ బాధలు విన్నవించామని తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తాము చేసిన రెండు వినతులను సామరస్యంతో విని కచ్చితంగా చేస్తాము అని హామీ ఇచ్చారని తెలిపారు. అల్లూరి సీతారామరాజు పేరు మీద క్షత్రియ భవనానికి స్థలం కేటాయించడం, తెలంగాణలో అన్ని కులాలకు ఏర్పాటు చేసిన విధంగానే క్షత్రియులకు కూడా క్షత్రియ కార్పొరేషన్ ఏర్పాటు అంశాలు ఉన్నాయని అన్నారు. ఆగస్టు 18న గచ్చిబౌలి, జిఎంసి బాలయోగి ఇండోర్ స్టేడియంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి క్షత్రియ సమాజం ఆధ్వర్యంలో అభినందన సభ ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు రఘురామరాజు, వెంకటేశ్వరరాజు, కోశాధికారి వెంకటేశ్వరరాజు, భూపతి రాజు రాజేంద్ర రాజు,రామకృష్ణ రాజు, జగపతి రాజు, గడి రాజు మూర్తి రాజు తదితరులు పాల్గొన్నారు.




# రాష్ట్రస్థాయి టోర్నమెంట్లో పాల్గొనే జగిత్యాల జిల్లా యూత్ బాస్కెట్ బాల్ జట్లు



**జగిత్యాల ఆగస్ట్ 22 (ప్రజామంటలు) :** మహబూబ్ నగర్ లో ఈనెల 25 26 తేదీలలో జరగనున్న రాష్ట్రస్థాయి యూత్ బాస్కెట్ బాల్ టోర్నమెంట్లో పాల్గొను జగిత్యాల జిల్లా బాల బాలికల జట్టులను ఎంపిక చేశామని వీరు జిల్లా జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తారని అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి తెలిపారు. బాలుర జట్టు శ్రీ చరణ్, అభినవ్, పృథ్వీతేజ్, బి శ్రీ చరణ్, సాకేత్, రోహన్, రిస్విక్ తేజ, అభిలాష్, హేమంత్, సాయి సిగ్నేష్, దిలీప్ చంద్ర, వర్షిత్ బాలికల జట్టు శరణ్య, సంజన, వర్షిత, సహస్ర, అర్చన, శ్రీ నైనా, శైలజ, పూజ, హారిక, సుధాన్వి, సహస్ర, సిరిలు ఎంపికైనరని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విశ్వ ప్రసాద్, కృష్ణ ప్రసాద్, అజయ్ బాబు, విద్యాసాగర్, రాజ్ కుమార్, లక్ష్మణ్, శశి, మంగ, విజ్ఞాన్. సామంత్, శ్రీరామ్, హరీష్ లు పాల్గొన్నారు.

# జనులను రంజింప చేస్తున్న జానపదాలు



**జనగామ ఆగస్ట్ 22 (ప్రజామంటలు) :** సమాజంలోని మూఢనమ్మకాలు, చేతబడులు తో పాటు గుడుంబా, గుట్కా వంటి మహమ్మారి వ్యసనాలు పారద్రోలేందుకు, ప్లాస్టిక్ వంటి పెనుభూతాలను సైతం తరిమికొట్టడంలో జానపద కళాకారులు చేస్తున్న కృషి అభినందించదగినదని జిల్లా పౌరసంబంధాల అధికారి శ్రీనివాసరావు అన్నారు. గురువారం సమీకృత జిల్లా అధికారుల భవన సముదాయంలో తెలంగాణ రాష్ట్ర జానపద కళాకారుల సంఘం రాష్ట్రకమిటీ ఆదేశానుసారం జిల్లా జానపద కళాకారుల సంఘం జిల్లా పౌరసంబంధాల అధికారి కార్యాలయంలో ప్రపంచ జానపద దినోత్సవాన్ని పురస్కరించుకొని జానపద కళాకారులు డిపిఆర్ఓ శ్రీనివాసరావు చే కేక్ కట్ చేయించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న డిపిఆర్ఓ మాట్లాడుతూ.... జనులను రంజింప చేస్తున్న జానపదాలు సమాజం ఉన్నంతకాలం జీవించే ఉంటాయని, 'జానపదం -మా ప్రాణపదం' అన్నారు. జానపద సాంస్కృతిక కళలు, కళారూపాలు మానవ శ్రమనుండి పుట్టి పురుడు పోసుకొని మానవ వికాసానికి, శ్రమ నుండి సేద తీరడానికి ఎంతగానో ఉపయోగపడ్డాయి అన్నారు. కళలను శ్రమజీవులే సృష్టించుకున్నారని, ప్రకృతిలో విహరిస్తూ పాటలు అల్లిన కష్ట జీవులు చెట్టునుండి పుట్టవరకు అన్నింటిని తన జానపదంలో శిల్పంగా తీర్చిదిద్దారని ఇదే సమయంలో అనేక ప్రాంతాలకు బతుకు తెరువుకోసం సంచరించిన సంచారజాతులు అనేక ప్రాంతాల సంస్కృతులను సాంప్రదాయలను పాటలుగా అల్లి సమాజానికి జ్ఞానాన్ని అందించారని, ఈ సాంస్కృతిక కళలనే వృత్తిగా చేసుకొని ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాల ప్రచారంలో భాగస్వామ్యం అందిస్తూ జీవనంగా చేసుకొని బతుకుతున్నవారు అనేకమంది జానపద కళారూపాలను వారే సజీవంగా కాపాడుతున్నారన్నారు. అంతేకాకుండా సమాజంలో నడిచే జీవన విధానాన్ని పూర్వీకుల చరిత్రను కులపురాణాలను చెబుతూ ఒక సూత్రబద్ధమైనజీవన విదానానికి అలవాటుపడే విదంగా వీరి కళలు తొడ్పడు తున్నాయని మానవుడి మనోవికాసానికి, వినోదానికి మంచినడవడికి జానపద కళారూపాలు ఆలంబనగా నిలిచాయని సినిమాలు టి.వి. లు లేని ఆరోజుల్లో కళాకారులకు ప్రజలు బ్రహ్మరథం పట్టేవారని అలసిపోయిన పల్లెప్రజలకు కళారూపాలు సేదతీర్చేవని గుర్తుచేస్తూ అలాగే ప్రతి సంవత్సరం తెలంగాణ రాష్ట్ర జానపద కళాకారుల సంఘం ఆధ్వర్యంలో జరగడం చాలా సంతోషంగా ఉన్నది అని జిల్లా కమిటీకి కృతజ్ఞతలు తెలియజేశారు. జిల్లాలో ఉన్న ప్రతియొక్కరికి ప్రపంచ జానపద దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఒ ఎస్ రేణుక, లక్ష్మీనారాయణ, సంపత్, అధ్యక్షులు ఊర సంపత్, జిల్లా నాయకులు కాసర్ల రమేష్, రఘునాథపల్లి మండలం అధ్యక్షులు మారపాక కుమారస్వామి. తదితరులు కళాకారులు పాల్గొన్నారు.

# సెప్టెంబర్ 1 న రెడ్డి జన సంక్షేమ సంఘం, జగిత్యాల ఎన్నికలు ముగిసిన ఉపసంహరణ ప్రక్రియ

**జగిత్యాల ఆగస్ట్ 22 (ప్రజామంటలు) :** జగిత్యాల జిల్లా రెడ్డి జన సంక్షేమ సంఘం కార్యవర్గము 2024-26 ఎన్నికలు వచ్చే నెల ఒకటిన జరపనున్నట్లు ఎన్నికల అధికారులు ఎన్నం నర్సింహా రెడ్డి, ముదుగంటి మహిపాల్ రెడ్డి గార్లు తెలిపారు నామినేషన్ల ప్రక్రియ, ఉపసంవరణ ప్రక్రియ నేటితో ముగిసిందని బరిలో ఉన్న అభ్యర్థులకు గుర్తులు కేటాయించినట్లు తెలిపారు అధ్యక్ష నికి 4 రు, ప్ర కార్యదర్శి కి 3 రు, కోశాధికారి కి 2 రు,ఉపాధ్యక్షనికి 2 రు, సంయుక్త కార్యదర్శి కి 4 రు, కార్యవర్గ సభ్యులుగా 16 రు మంది పోటీలో ఉన్నారని ఎన్నికలు సెప్టెంబర్ 1న ఉదయం 8 గం ల నుండి మ 2 గంల వరకు పోలింగ్ జరిపి అదే రోజు కౌంటింగ్ ప్రక్రియ జరిపి పలితాలు ప్రకటించబడునని తెలిపారు కార్యక్రమంలో రెడ్డి జన సంక్షేమ సంఘం అధ్యక్షులు డాక్టర్ ఎడమల శైలేందేర్ రెడ్డి, ప్ర కార్యదర్శి ముస్కు రాంగోపాల్ రెడ్డి, కోశాధికారి కన్నవేని మల్లారెడ్డి లు పాల్గొన్నారు.

# షరతులు లేకుండా భేషరతుగా రుణమాఫీ చేయాలి ఆర్డీవో కార్యాలయంలో వినతిపత్రం అందజేత








**జగిత్యాల ఆగస్ట్ 22 (ప్రజామంటలు) :** జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామి ప్రకారం ఎలాంటి షరతులు లేకుండా రైతులందరికీ వెంటనే రూ.2 లక్షల రుణ మాఫీ చేయాలని జగిత్యాల ఆర్డీవో కార్యాలయం వద్ద చేపట్టిన రైతు దర్నాలో పాల్గొని, ఆర్డివో కార్యాలయంలో వినతిపత్రం సమర్పించిన బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు, ఎమ్మెల్సీ ఎల్. రమణ, జిల్లా పరిషత్ తొలి చైర్ పర్సన్ దావ వసంతసురేష్, మాజీ మార్క్ ఫెడ్ చైర్మన్ లోక బాపురెడ్డి, మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ హరిచరణ్ రావు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... ఎన్నికల హామీలో ఇచ్చిన విధంగా ఎలాంటి షరతులు లేకుండా భేషరతుగా రాష్ట్ర ప్రభుత్వం రైతులకు రుణమాఫీ చేయాలనీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఏక కాలంలో రుణమాఫీ అని అబద్దపు హామీలు ఇచ్చి,అధికారంలోకి వచ్చాక అంక్షల పేరుతో రైతులను అరిగోస పెట్టడం రాష్ట్ర ప్రభుత్వానికి తగదన్నారు.అరుగాలం కష్టపడిన రైతులను నట్టేట ముంచే పరిస్థితిని కాంగ్రెస్ ప్రభుత్వం తెచ్చిందని విమర్శించారు.డిసెంబర్ 9 నుండి రైతులకు రుణమాఫీ చేస్తామని ప్రకటించి ఆగస్టు 15 వరకు కూడా పూర్తిస్థాయిలో రుణమాఫీ జరగలేదన్నారు.నేతల మాటల్లో ఒకలా,బడ్జెట్ లో మరోలా, వాస్తవ పరిస్థితి ఇంకోలా లెక్కలతో మభ్యపెట్టడం ప్రభుత్వ పనితీరుకు, హామీల అమలు తీరుకు నిదర్శనం అన్నారు. రైతు బంధును రైతు భరోసాగా పేరు మార్చారు. కానీ నిధులు మాత్రం విడుదల చెయ్యలేదన్నారు. వరికి బోనస్ ఇస్తామని సన్నరకం వడ్లలకు మాత్రమే వర్తిస్తుందని పేర్కొన్నారని పూటకో మాట, రోజుకో విధానం అన్నట్లుగా ఉందని ఏద్దేవా చేశారు. తొమ్మిది నెలలు అధికారం గడిచిన ఆరు గ్యారంటీలను అమలు చేయలేదని విమర్శించారు. పంటలకు ఎస్ఆర్ఎస్పీ ద్వారా పంటలకు నీరు అందించే పరిస్థితి లేదని,కేసీఆర్ పై కక్ష్యతో రైతుల నోట్లో మట్టి కొట్టడం సరికాదన్నారు. రైతులను ఆదుకునే ఏకైక నాయకుడు కేసీఆర్ ని అన్నారు. తెలంగాణ జాతిపిత అయినటువంటి కేసీఆర్ పై రేవంత్ రెడ్డి ఇష్టారితిన మాట్లాడడం తగదన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, రైతులు, మహిళలు, కార్యకర్తలు, బిఆర్ఎస్ పార్టీ కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

# మున్నురుకాపు సంఘం జిల్లా అధ్యక్షులు చెదలు సత్తన్నను సన్మానించిన డాక్టర్ పేట భాస్కర్



కోరుట్ల ఆగస్ట్ 22 (ప్రజామంటలు): జగిత్యాల జిల్లా మున్నురుకాపు సంఘం జిల్లా నూతన అధ్యక్షులు గా ఎన్నికైన చెదలు సత్యనారాయణ (సత్తన్న) ను తెలంగాణ ప్రజాసంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పేట భాస్కర్ ఘనంగా సన్మానించారు. గురువారం పేట భాస్కర్ నివాసంలో ఈనెల25 న జిల్లా కేంద్రంలోని బండారి గార్డెన్ లో ప్రమాణ స్వీకారం చేయనున్న చెదలు సత్తన్న నూతన కమిటీ ఆహ్వాన పత్రికను ఇచ్చేందుకు వచ్చిన సందర్భంగా జిల్లా అధ్యక్షుడితో పాటు జిల్లా ఉపాధ్యక్షుడు బండారి శంకర్ ను పేట భాస్కర్ ఘనంగా సన్మానించారు. జిల్లాలో మున్నురుకాపు సంఘంను మరియు వివిధ కుల సంఘాలను ప్రజాసంఘాలను బలోపేతం చేసే దిశలో జిల్లా నూతన అధ్యక్షులు మరియు కార్యవర్గం ముందుకు వెళ్ళాలని పేట భాస్కర్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో కోరుట్ల మున్నురుకాపు ఆమ్ సంఘం అధ్యక్షులు ఎలిశెట్టి గంగారెడ్డి, మాదిగ కుల సంఘం అధ్యక్షులు శనిగారపు రాజేష్, కాపు సంఘ నాయకులు అదే రాజన్న, మానాల భూమయ్య, సుతారి నరేందర్, కోరవేణి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# పలు అభివృద్ధి పనులపై జిల్లా కలెక్టర్ తో చర్చించిన ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్



**జగిత్యాల ఆగస్ట్ 22 (ప్రజామంటలు) :** జగిత్యాల పట్టణము నూకపల్లి లో ఇళ్లులేని నిరుపేదలకు నిర్మిస్తున్న డబల్ బెడ్ రూం ఇండ్ల కు మౌలిక సదుపాయాలకు గాను 18 కోట్లు డ్రైనేజీ, ఎలక్ట్రిసిటీ, రహదారి పనులకు మంజూరు కాగా టెండర్ లు కూడా పూర్తి అయ్యాయని పనులు ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు. 4520 డబల్ బెడ్ ఇండ్ల కు మరియు గతంలో కేటాయించిన ఇందిరమ్మ ఇండ్ల కు 14 కోట్ల తాగు నీటి సౌకర్యం కోసం ట్యాంక్ లు,పైప్ లైన్ పనుల ప్రారంభం గురించి చర్చించడం జరిగింది. 4520 డబల్ బెడ్ రూం ఇండ్ల లో 3700 పైగా ఇండ్లు లబ్ధిదారులకు గతంలో కేటాయించగా, మిగిలిన 800 పైగా ఇండ్లు పంపిణీ చేయాల్సి ఉండగా పంపిణీ ప్రక్రియ ఇప్పటివరకు దరఖాస్తు చేసుకున్న వారికి లేదా నూతనంగా పట్టణంలో రేషన్ కార్డు ఉన్న వారికి అవకాశం ఇస్తే మీసేవా కేంద్రాల వారికి అవసరమైన దరఖాస్తు ప్రక్రియ తెలపాలి. అనర్హులు లేకుండా చూడాలి అని చర్చించడం జరిగిందని తెలిపారు. అంతర్గాం గ్రామంలో నిర్మిస్తున్న డబల్ బెడ్ రూం ఇండ్ల కు మౌలిక సదుపాయాలు డ్రైనేజీ,కరెంట్,రహదారులు నిర్మాణం పై అధికారులతో చర్చించడం జరిగిందన్నారు. బీట్ బజార్ లో 4 కోట్లతో నిర్మించిన సమీకృత మార్కెట్ నిరుపయోగంగా ఉందనీ,వినియోగం లోకి తీసుకువస్తే పట్టణ ప్రజలకు రైతులకు,వ్యాపారులకు ఉపయోగంగా మారుతుందని,త్వరలోనే కలెక్టర్ తో కలిసి పరిశీలన చేస్తాం అని అధికారులకు తెలిపారు. జగిత్యాల కు గతంలో మంజూరై, ఫ్రిజ్ కాబడ్డ 25 కోట్ల టియూ ఎఫ్ఐడిసి నిదులు మళ్ళీ మంజూరు చేయటం జరిగింది.. 18 కోట్ల నిధులకు అడ్మినిస్ట్రేటివ్ సాంక్షన్ విషయం పై పబ్లిక్ హెల్త్ ఈ ఈ తో చర్చించడం జరిగినది. అవసరమైన పనులు ప్రక్రియ త్వరిత గతిన ప్రారంభించాలని ఆదేశించారు. తాగు నీటి కార్యక్రమం అమృత్ కార్యక్రమం పై కూడా ఆర్ డబ్ల్యూ ఎస్ అధికారులతో చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రాంబాబు, ఆర్డీవో మధుసూదన్, మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య, ఈఈ లు సంపత్, రెహమాన్, శేఖర్ రెడ్డి ,డి ఈ లు రాజేశ్వర్, మిలింద్, జలంధర్ రెడ్డి, ఏ ఈ లు,అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అల్లిపూర్, పెద్దాపూర్ గురుకులాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్ బి. సత్య ప్రసాద్



**కోరుట్ల ఆగస్ట్ 22 (ప్రజామంటలు) :** రాయికల్ మండలం అల్లిపూర్, మెట్టుపల్లి మండలం పెద్దాపూర్ గురుకుల పాఠశాలలను జగిత్యాల మరియు మెటుపల్లి ఆర్.డి.ఓ తో కలిసి జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ గురుకుల పాఠశాలను మొత్తం సందర్శించి, విద్యార్థుల స్థితిగతులను, వారికి కల్పిస్తున్న వసతులను అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా విద్యా ప్రమాణాలు, మౌళిక సదుపాయాల గురించి విద్యార్థులతో మాట్లాడారు. ఇందులో భాగంగా గురుకుల పాఠశాలకు కాంపౌండ్ వాల్, టాయిలెట్లకు డోర్ లను, మెస్ డోర్స్, చిన్న చిన్న మరమ్మతులను చేయించాలని అధికారులకు సూచించారు. డైనింగ్ హాల్ షెడ్ నిర్మాణానికి ఎస్టిమేషన్ సమర్పిస్తే నిధులు మంజూరు చేస్తామని ఆయన తెలిపారు. ప్రిన్సిపాల్ మరియు టీచర్లతో విద్యార్థుల విద్యా, ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని ఆయన పేర్కొన్నారు. కలెక్టర్ వెంట ఆర్.డి.ఓ. మధుసుధన్, మెటుపల్లి ఆర్డీవో శ్రీనివాస్, జిల్లా సంక్షేమ అధికారి నరేష్, బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ ఎల్. సాయిబాబా, డిప్యూటీ తహసీల్దార్, ఎంపిడిఓ, గురుకుల పాఠశాల జిల్లా కో-ఆర్డినేటర్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 29న రాష్ట్ర గవర్నర్ జిల్లా పర్యటన ఏర్పాట్లను పకడ్బందీగా నిర్వహించాలి

## జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



**జనగామ ఆగస్ట్ 22 (ప్రజామంటలు) :** జిల్లాలోని సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మినీ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్, డీసీపీ రాజ మహేంద్ర నాయక్ లతో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ రాష్ట్ర గవర్నర్ జిల్లా పర్యటన నిమిత్తం ఏర్పాట్లపై జిల్లా అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.... ఈ నెల 29న తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ జనగామ జిల్లా పర్యటనకు రానున్నట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో రోడ్లను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఫాగింగ్ చేయాలని, ప్రోటోకాల్ ప్రకారం రూట్ మ్యాప్ తయారు చేయాలని, ఫ్లెక్సీ లు రూపొందించాలని, జిల్లా అభివృద్ధి, సంక్షేమంపై నోట్స్ సమర్పించాలని, స్వయం సహాయక సంఘాలు, పెంబర్తి వారిచే హస్తకళలపై కలెక్టరేట్ లో స్టాల్ ఏర్పాటు చేయాలని, అంబులెన్స్ అందుబాటులో ఉండాలని, భోజన వసతులు, తాగునీరు తదితర అన్ని మౌలిక సదుపాయాలు కల్పించాలని, రోడ్ల మరమ్మతులు చేపట్టాలని, విద్యుత్ కు అంతరాయం కలగకుండా చూడాలని, ఐడీ కార్డులు తప్పనిసరిగా ఉండాలని, అందుకు తగిన అన్ని ఏర్పాట్లను పకడ్బందీగా నిర్వహించాలని సంబంధిత వివిధ శాఖల అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో ఆర్డీఓలు కొమురయ్య, వెంకన్న, జెడ్పీ సీఈవో సరిత, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# తపాలా శాఖ అందిస్తున్న పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

## బ్రాంచి పోస్ట్ మాస్టర్ రాజేశం



**కోరుట్ల ఆగస్ట్ 22 (ప్రజామంటలు):** కేంద్ర ప్రభుత్వం తపాలా శాఖ ద్వారా అందిస్తున్న పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ దురిశెట్టి రాజేశం అన్నారు. చిట్టాపూర్ గ్రామంలో తపాల శాఖ ఆధ్వర్యంలో పోస్టల్ బీమా పథకాలపై నిర్వహించిన అవగాహన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. సుకన్య సమృద్ధి యోజన, ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన, జీవనజ్యోతి భీమా యోజన, గ్రామీణ తపాలా శాఖ భీమా యోజన, సేవింగ్స్ ఖాతా వంటి పథకాలపై అవగాహన కల్పించారు. 18 నుండి 65 సంవత్సరాల లోపు వారు బీమా పొందేందుకు అర్హులన్నారు. పాము కాటు, గుండెపోటు, విద్యుత్ ఘాతంతో మృతి చెందితే పది లక్షల జనరల్ ఇన్సూరెన్స్ అందిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సామాజికవేత్త విష్ణువర్ధన్ రాజు, కొండ గణేష్ , దురిశెట్టి రవీందర్, నేరెళ్ల లక్ష్మీనారాయణ, సిద్దు, కంది వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# గల్ఫ్ లో మరణించిన రామస్వామి మృతదేహాన్ని మెటుపల్లికి తెప్పించాలి





**మెటుపల్లి ఆగస్ట్ 22 (ప్రజామంటలు) :** గల్ఫ్ లో మరణించిన అల్లె రామస్వామి మృతదేహాన్ని మెటుపల్లి కి రప్పించడానికి ప్రభుత్వం సహకరించాలని ఆయన భార్య విజ్ఞప్తి చేసింది. గతంలో రెండుసార్లు గల్ఫ్ దేశాలకు వెళ్ళినా కలిసిరాక తిరిగి వచ్చి, అప్పు చేసి మళ్ళీ వెళ్లి అక్కడ అనారోగ్యంతో మృతి చెందినట్లు తెలుస్తోంది. ప్రభుత్వం గల్ఫ్ కార్మికుని కుటుంబాన్ని, ఆదుకొని, కుటుంబాన్ని ఆదుకోవాలని, గల్ఫ్ మృతుల కుటుంబాలను ఆదుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం గల్ఫ్ బోర్డ్ తొ పాటు రూ. 5 లక్షల ఎక్స్ గ్రేషియా చెల్లించాలని, గల్ఫ్ కార్మికుల సంక్షేమానికి రూ. 500 కోట్ల వార్షిక బడ్జెట్ కేటాయించి, ప్రవాసి భారతీయ బీమా యోజన అనే రూ.10 లక్షల విలువైన ప్రమాద బీమా పథకంలో సహజ మరణంను కూడా చేర్చాలని ప్రవాసి మిత్ర లేబర్ యూనియన్ యూఏఈ దుబాయ్ అధ్యక్షులు బత్తిని రాజా గౌడ్ ప్రభుత్వాన్ని కోరారు.

# పేద విద్యార్థి భూక్యా వెంకన్న కు రూ. 25 వేలు

## ఆర్థిక సహాయం చేసిన మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య



**జనగామ ఆగస్ట్ 22 (ప్రజామంటలు) :** జనగామ జిల్లా నర్మెట మండలం లోక్యతండ గ్రామానికి చెందిన భూక్య వెంకన్న పసితనంలోనే తల్లిదండ్రులను కోల్పోయి జనగామ గిరిజన ఆశ్రమంలో ఉంటూ పదో తరగతి పూర్తి చేసి ప్రభుత్వ కళాశాల లో ఇంటర్మీడియట్ పూర్తిచేసుకుని పై చదువుల కై ఢిల్లీలోని కేంద్రీయ విశ్వవిద్యాలయంలో సీటు సాధించారు. చదువు ఉచితమే అయిన కనీసము హాస్టల్ ఖర్చులు లేని దయానియస్థితిలో ఉన్న భూక్యా వెంకన్న విషయం సోషల్ మీడియా ప్రముఖ పత్రిక ద్వారా తెలుసుకున్న మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య పొన్నాల ఫౌండేషన్ ద్వారా భుక్యా వెంకన్న కి 25వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు. ఈ సహాయాన్ని గురువారం జనగామ గిరిజన ఆశ్రమంలో ఉంటున్న వెంకన్నకి జనగామ మాజీ మున్సిపల్ కౌన్సిలర్ శ్రీనివాస్, ఎండి మాజీద్, సౌడ మహేష్ కలిసి అందించారు.

# మెగా ఫ్యామిలీ అభిమాన సంఘాల జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పర్లపల్లి రమేష్ ఆధ్వర్యంలో మెగాస్టార్ జన్మదిన వేడుకలు




జమ్మికుంట ఆగస్ట్ 22 (ప్రజామంటలు): గురువారం డాక్టర్ పద్మ విభూషణ్ మెగాస్టార్ చిరంజీవి గారి పుట్టినరోజు సందర్భంగా జమ్మికుంట లోని శ్రీ సత్య సాయి దివ్యంగుల ప్రత్యేక పాఠశాలలో మెగా ఫ్యామిలీ అభిమాన సంఘాల జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పర్లపల్లి రమేష్ గారి ఆధ్వర్యంలోపిల్లలకి స్వీట్లు మరియు పండ్లు పంపిణీ చేయడం జరిగింది. అదేవిధంగా పాఠశాల ఆవరణంలో పండ్ల మొక్కలు నాటడం జరిగింది మరియు చిరంజీవి గారు ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రత్యేకంగా గణపతి పూజ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో అభిమాన సంఘాల ప్రతినిధులు నంపెల్లి రవి కనవేన నాగరాజు రాచపల్లి ప్రశాంత్ సముద్రాల సంపత్ రాచపల్లి చింటూ పులవెన రవి కుమార్ రంజిత్ ప్రణయ్ వినయ్ అజయ్ శ్రీకాంత్ చిరంజీవి అభిమానులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఎల్. రమణ ను కలిసిన మున్సిపల్ ఛైర్పర్సన్, నూతనంగా ఎన్నికైన పద్మశాలి సేవా సంఘు కార్యవర్గం





**జగిత్యాల ఆగస్ట్ 22 (ప్రజామంటలు) :** ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఎమ్మెల్సీ ఎల్. రమణ ను వారి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసిన జగిత్యాల మున్సిపల్ ఛైర్పర్సన్ ఆడువాల జ్యోతి లక్ష్మణ్. మరియు ఇటీవల నూతనంగా ఎన్నికైన పద్మశాలి సేవా సంఘం నూతన కార్యవర్గ సభ్యులు ఎమ్మెల్సీ ఎల్. రమణ ను మర్యాద పూర్వకంగా కలిసి శాలువా తో సత్కరించారు. వీరి వెంట మాజీ మున్సిపల్ ఛైర్పర్సన్ మెట్ట భట్టి, సీనియర్ నాయకులు, పద్మశాలి సేవ సంఘం మాజీ అధ్యక్షుడు వొల్లాల గంగాధర్, పద్మశాలి సేవ సంఘం సభ్యులు మరియు స్థానికులు పాల్గొన్నారు.

# కొర్వి కృష్ణస్వామి జయంతిని అధికారికంగా నిర్వహించాలి



**సికింద్రాబాద్ ఆగస్ట్ 22 (ప్రజామంటలు) :** హైదరాబాద్ సిటీ మొదటి మేయర్, విద్యావేత్త, పత్రికా సంపాదకులు దివంగత కొర్వి కృష్ణస్వామి ముదిరాజ్ 131 జయంతిని ఈనెల 25న రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకొని అధికారికంగా నిర్వహించాలని అఖిల భారత ముదిరాజ్ సంఘం ఎగ్జిక్యూటివ్ మెంబర్ పొట్లకాయల వెంకటేశ్వర్లు ఒక ప్రకటనలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరారు. హైదరాబాద్ సిటీని ఒక గొప్ప నగరంగా తీర్చిదిద్దిన కొందరిలో కొర్వి కృష్ణస్వామి ఒకరని తెలిపారు. అణగారిన వర్గాల ప్రజలకు అండగా, తన జర్నలిజం వృత్తితో ఎన్నో సామాజిక రుగ్మతలను ఆయన రూపుమాపారన్నారు. పత్రికా సంపాదకుడిగా ఆయన నేటి తరానికి ఆదర్శంగా నిలిచారన్నారు. పూర్వం బడుగు బలహీన వర్గాలకు ఒక సంఘం అనేది లేకుండా ఉన్న సందర్భాల్లో సమాజంలో కులాల ప్రాతిపదికన సంఘాల ఐక్యతకు ఆయన చేసిన కృషి ఎనలేనిదన్నారు. కొర్వి కృష్ణస్వామి చరిత్రను ఒకసారి అవలోకన చేసుకొని, రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 25న రానున్న కొర్వి కృష్ణస్వామి 131 వ జయంతి నుంచి అధికారికంగా జయంతి నిర్వహించేలా ఉత్వర్వులు ఇవ్వాలని సీఎం ను కోరారు.

# జనసేన పార్టీ ఆధ్వర్యంలో కోరుట్లలో రక్తదాన శిబిరం



**కోరుట్ల ఆగస్ట్ 22 (ప్రజామంటలు) :** జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలో జనసేన పార్టీ ఆధ్వర్యంలో పద్మ విభూషణ్ కొణిదల చిరంజీవి మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి శ్రీ కొణిదల పవన్ కళ్యాణ్ ల పుట్టినరోజు సందర్భంగా రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు.అనంతరం ఆంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు, బస్టాండ్, గవర్నమెంట్ హాస్పిటల్ ఆవరణలో పండ్ల పంపిణీ చేసి, కేక్ కట్ చేయడం జరిగింది. దీంట్లో జనసైనికులు అందరూ మరియు మెగా స్టార్ అభిమానులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఉమ్మడి కరీంనగర్ జిల్లా సీనియర్ నాయకులు ఓడ్నాల రామారావు మాట్లాడుతూ.... మొట్టమొదటిసారిగా జనసేన పార్టీ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని,ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున స్పందన వచ్చింది. అదేవిధంగా ఇలాంటి కార్యక్రమాలు కాకుండా తెలంగాణలో ప్రజల సమస్యలపై పోరాడుతామని ఆయన తెలిపారు. ముందు ముందు ఇలాంటి ఎన్నో కార్యక్రమాలు జనసేన పార్టీ ఆధ్వర్యంలో చేయడం జరుగుతుందని, గొప్పగా విజయవంతం చేసిన కోరుట్ల మెటుపల్లి మరియు మండలాల గ్రామాల జనసైనికులు అందరికీ ధన్యవాదాలు తెలిపారు.ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్నవారు సాయి కృష్ణ, విజయ్, అనిల్, అభినవ్, రాజు, విజయ్, రాకేష్, అశోక్, రంజిత్, శశి, రాజేందర్, ఆనంద్, రమేష్ పెద్ద మొత్తంలో జనసైనికులు పాల్గొన్నారు.

# కోరుట్లలో శివాజీ విగ్రహం ఏర్పాటులో భాగంగా చౌరస్తా వద్ద శివాజీ ఫ్లెక్సీ కి పూజా కార్యక్రమం



**కోరుట్ల ఆగస్ట్ 22 (ప్రజామంటలు) :** కోరుట్ల భజరంగ్ దళ్ ఆధ్వర్యంలో శివాజీ చౌరస్తా వద్ద ఛత్రపతి శివాజీ విగ్రహం ఏర్పాటులో భాగంగా శివాజీ ఫ్లెక్సీ ఏర్పాటు చేసి పూజ కార్యక్రమం నిర్వహించిన భజరంగ్ కార్యకర్తలు. గత నెల రోజులుగా కోరుట్ల కల్లూరు రోడ్ జంక్షన్ వద్ద హిందూ హృదయ సామ్రాట్ ఛత్రపతి శివాజీ విగ్రహం ఏర్పాటు చేయాలనీ కమిషనర్ కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. అలాగే బుధవారం రోజున జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. స్థానిక కమిషనర్ ఈ విషయం గురించి కౌన్సిల్ లో నిర్ణయం కోసం తెలియజేస్తానని తెలిపి బుధవారం రాత్రి సమయం లో పనులు ప్రారంభించడం జరిగింది. కావున భజరంగ్ దళ్ కార్యకర్తలు జంక్షన్ వద్ద శివాజీ విగ్రహం ఏర్పాటు చేయాలనీ డిమాండ్ చేస్తూ, అన్ని హిందూ సంఘాల నాయకులతో కలిసి శివాజీ విగ్రహ స్థాపన పూజ కార్యక్రమం నిర్వహించారు.

# రైతులపై కాంగ్రెస్ వైఖరికి నిరసనగా రైతు ధర్నా పాల్గొన్న ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్



**కోరుట్ల ఆగస్ట్ 22 (ప్రజామంటలు) :** రుణమాఫీకి సంబంధించి ఎలాంటి ఆంక్షలు లేకుండా రైతులందరికీ రుణాన్ని మాఫీ చేయాలని డిమాండ్ చేస్తూ భారత రాష్ట్ర సమితి తరఫున రైతన్నల కోసం రైతుధర్నా కార్యక్రమాన్ని నిర్వహించామని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ తెలిపారు.జగిత్యాల జిల్లా వ్యాప్తంగా జిల్లా పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, కాంగ్రెస్ పార్టీ రైతులకు రుణమాఫీ ప్రయోజనం పొందకపోవటంతో రైతులు ఆందోళన చెందుతున్నారని ఆయన అన్నారు. ఒకవైపు రాష్ట్ర ముఖ్యమంత్రి రెండు లక్షల వరకు అందరికీ రుణమాఫీ అయ్యిందని చెబుతుంటే మంత్రులు మాత్రం ఇంకా రుణమాఫీ పూర్తికాలేదని కార్యక్రమం కొనసాగుతుందని చెబుతున్నారన్నారు. ఎవరికీ తోచిన విధంగా వారు మాట్లాడుతూ రైతన్నలను ఆయోమయానికి, ఆవేదనకు గురి చేస్తున్నారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు నియోజకవర్గానికి చెందిన మండల అధ్యక్షులు, మాజీ జెడ్పిటిసిలు, మాజీ ఎంపిటిసిలు, మాజీ సర్పంచులు, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆరె అయాన్ష్ పుట్టినరోజు అన్నదానం



**జనగామ ఆగస్ట్ 22 (ప్రజామంటలు) :** ఆరె అయాన్ష్ పుట్టినరోజు సందర్భంగా తల్లిదండ్రులు ఆరె రవళి మహేష్ రాజరాజేశ్వరి వృద్ధాశ్రమంలో అన్నదానం, 25 కిలోల బియ్యం, పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జనగామ అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంతెన మణికుమార్, ముఖ్య సలహాదారుడు వంగ భీమ్ రాజు మాట్లాడుతూ భారతదేశంలో ఆకలి చావులు లేకుండా నియంత్రణ లక్ష్యంగా ప్రతి ఒక్కరు భాగస్వాములు అవుతూ అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉల్లెంగుల సాగర్ కటబోయిన సంజు,రాంప రోహిత్, అమ్మ ఫౌండేషన్ టీమ్ సభ్యులు మద్దెల కార్తిక్ పల్లె హరీష్, తదితరులు పాల్గొన్నారు.

# రూ.30 లక్షలు పట్టుకుని రూ. రెండు లక్షలు చూపించారు.. పోలీసులపై వేటు..

**హైదరాబాద్ (ప్రజా మంటలు) :** జోగుళాంబ గద్వాల జిల్లా ఉండవెల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన పేకాట వ్యవహారంలో పోలీసులపై పలు అవినీతి ఆరోపణల ఉన్నతాధికారులు స్పందించారు.పోలీస్ అధికారులపై వేటు వేస్తూ, మల్టీజోన్-11 ఐజీపీ వి.సత్యనారాయణ ఉత్తర్వులు జారీ చేశారు.ఉండవల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో కర్నూల్ జిల్లాకు చెందిన కొంతమంది పేకాట రాయుళ్లు పేకాట ఆడుతుండగా జిల్లా పోలీస్ బృందం దాడి చేసింది. ఆ సందర్భంగా వారి నుంచి దాదాపు రూ.30 లక్షలు పట్టుకుంటే కేవలం రూ. రెండు లక్షల పైచిలుకు నగదును చూపించారని ఆరోపణలు వచ్చాయి. ముగ్గురు పోలీస్ అధికారులపై చర్యలకు ఐజీపీ వి.సత్యనారాయణ చర్యలు తీసుకున్నారు. వారిలో జోగుళాంబ గద్వాల జిల్లా స్పెషల్ బ్రాంచ్ సీఐ జములప్ప, మహబూబ్‌నగర్ జిల్లా నవాబుపేట ఎస్ఐ విక్రంకు పేకాట రాయుళ్లతో పరోక్ష సంబంధాలు ఉన్నట్లు వెలుగులోకి వచ్చింది.

# రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేయాలని నిరసన తెలిపిన బీఆర్ఎస్ నాయకులు



**వేలేర్ ఆగస్ట్ 22 (ప్రజామంటలు) :** వేలేరు మండల కేంద్రంలో బీ అర్ ఎస్ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు, జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య ఆదేశాల మేరకు రైతు రుణ మాఫీ కాంగ్రెస్ పార్టీ చేసిన మోసంపై బీఆర్ఎస్ రణం ధర్నా కార్యక్రమం మండల కేంద్రంలోనీ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్యాంకు వద్ద ఈ కార్యక్రమానికి మాజీ జడ్పీటీసీ చాడ సరిత ,మాజీ మండల అధ్యక్షులు మరిజె నర్సింహారావు, మాజీ వైస్ ఎంపీపీ అంగోత్ సంపత్, మాజీ సర్పంచ్ కాయిత మాధవరెడ్డి, మాజీ కో ఆప్షన్ మెంబర్ మొహమ్మద్ జానీ, మండల యూత్ నాయకులు, సురేష్, సంపత్,మెరుగు ప్రభాకర్ రెడ్డి, భట్టు ప్రభాకర్, ఫారుక్, కిరణ్, రైతులు పాల్గొన్నారు. ఈ సంధర్భంగా జడ్పీటీసీ చాడ సరిత మాట్లాడుతూ....కాంగ్రెస్ ఎన్నికల ముందు ఇచ్చిన హామీల ప్రకారం యెటువంటి ఆంక్షలు లేకుండా రైతులందరికీ రెండు లక్షల రుణ మాఫీ చేయాలి,చేయని పక్షన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన పదవికి రాజీనామా చేయాలి అని డిమాండ్ చేసారు. రైతులకు అండగా బీఆర్ఎస్ పార్టీ పోరాటం చేస్తూనే ఉంటుంది అని తెలియజేసారు.

# వెల్లుల్ల, జగ్గాసాగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సందర్శించిన జోనల్ మలేరియా అధికారి




**జగిత్యాల ఆగస్ట్ 22 (ప్రజామంటలు) :** జిల్లాలోని జగ్గసాగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ను, జోనల్ మలేరియా అధికారి డాక్టర్ సునీల్ కుమార్ మరియు అసిస్టెంట్ డైరెక్టర్ ఎంటమాలజీ నాగయ్య సందర్శించారు. వెల్లుల్ల మరియు జగ్గాసాగర్ గ్రామాలను సందర్శించి గ్రామాలలో క్షేత్ర పర్యటన చేస్తూ ఆరోగ్య కార్యకర్తలకు ఆశా కార్యకర్తలకు దోమ లార్వాలను నివారించే పద్ధతులను,స్ప్రే గురించి శిక్షణ ఇస్తూ అవగాహన కల్పించారు. అదే మాదిరిగా గ్రామంలో సమావేశాలు నిర్వహించి ప్రజలకు కాలనుగుణ వ్యాధుల పట్ల అప్రమత్త, ఉండేవిధంగా, వ్యాధులు రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఎన్ శ్రీనివాస్ ప్రోగ్రాం అధికారి, సత్యనారాయణ అసిస్టెంట్ మలేరియా అధికారి వైద్యాధికారి అధికారి అంజిత్ రెడ్డి,సబ్ యూనిట్ ఆఫీస్ విలాయత్ బేగ్,పంచాయితీ కార్యదర్శి నారాయణ, పర్యవేక్షకులు అచ్యుతరావు, శ్రీనివాస్, రమేష్ ,ప్రభావతి ఆరోగ్య కార్యక్తలు మరియు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# అంతర్రాష్ట్ర దొంగల ముఠా సంచారం ప్రజలు జాగ్రత్తగా ఉండాలని పోలీస్ వారి విన్నపం



**ఎల్కతుర్తి ఆగస్ట్ 22 (ప్రజామంటలు) :** ఇందుమూలంగా ఎల్కతుర్తి పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాల పెద్దలకు మరియు నివాసులకు తెలియపరచినది ఏమనగా మన ప్రాంతానికి ఉత్తర భారత నుండి అంతర్రాష్ట్ర దొంగల ముఠా వచ్చి సంచరించున్నది. ఇంటి యజమానులు ఇంటి తాళం వేసి ఇతర ప్రాంతాలకు కానీ లేక వేరే ఊరికి వెళ్ళినప్పుడు మీ యొక్క నమ్మకస్తులైన పక్కింటి వారికి గాని లేదా ఎల్కతుర్తి పోలీస్ వారికి గాని సమాచారం ఇచ్చి వెళ్లవలసిందిగా కోరుచున్నాము. అదే విధంగా గ్రామాల ప్రజలకు ఎల్కతుర్తి పోలీసు వారి విజ్ఞప్తి సీసీ కెమెరాలు అమర్చుకోగలరని మనవి. మీ ప్రాంతంలో అనుమానాస్పదంగా తిరిగినచో సమాచారం ఇవ్వగలరు. ఎల్కతుర్తి ఎస్.హెచ్.ఓ. 87126 85130, పి.ఎస్. ఎల్కతుర్తి 87126 85013 లేదా డైల్ 100 కు కాల్ చేయగలరు.

# గచ్చిబౌలిలో అంతర్జాతీయ సెక్స్ రాకెట్ గుట్టు రట్టు..



**హైదరాబాద్ (ప్రజా మంటలు) :** గచ్చిబౌలిలో అంతర్జాతీయ సెక్స్ రాకెట్ గుట్టు రట్టు చేశారు హైదరాబాద్ పోలీసులు. ఈ వ్యభిచార గృహంలో 17 మంది విదేశీ యువతులను పోలీసులు పట్టుకున్నారు.అంతర్జాతీయ యువతులతో ఆన్‌లైన్ వెబ్‌సైట్ ద్వారా ఆర్గనైజ్డ్‌గా వ్యభిచారం చేయిస్తున్న గుట్టును గచ్చిబౌలి పోలీసులు, యాంటీ ఉమెన్ ట్రాఫికింగ్ పోలీసులు రట్టు చేశారు. గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ పరిధిలో కొండాపూర్‌లోని ఒక ఇండిపెండెంట్ హౌస్‌లో ఈ గలీజు దందాను నడిపిస్తున్నట్టు పోలీసులు గుర్తించారు. పోలీసులకు వచ్చిన విశ్వసనీయ సమాచారం మేరకు.. సదరు ఇంటిపై పోలీసులు దాడి చేశారు. ఈ దాడిలో విస్తుపోయే విషయాలు వెలుగులోకి వచ్చాయి. ఆ ఇండిపెండెంట్ ఇంట్లో.. ఊహించని రీతిలో కుప్పలు కుప్పలుగా విదేశీ యువతులు కనిపించారు. కెన్యా దేశానికి చెందిన 14 మంది, యుగాండా, టాంజానియా దేశాలకు చెందిన ముగ్గురిని.. ఇలా మొత్తంగా 17 మంది విదేశీ యువతులను పోలీసులు అదుపులోకి తీసుకుని సేఫ్ హౌస్‌కు తరలించారు. కాగా.. ఈ చీకటి దందాను నడిపిస్తున్న నిర్వాహకుడు శివ కుమార్‌తో పాటు ఇద్దరు విటులను కూడా పోలీసులు అరెస్టు చేశారు.

# వార్డులలో ఆంటీ లార్వా స్ప్రే పరిశీలించిన మున్సిపల్ కమిషనర్



**మెట్ పల్లి ఆగస్ట్ 22 (ప్రజామంటలు) :** మెట్ పల్లి మున్సిపల్ కమిషనర్ టీ. మోహన్ పలువార్డులలో పారిశుద్ధ్య పనులను ఆంటీ లార్వా స్ప్రే చేయించడాన్ని పరిశీలించారు. కమిషనర్ మాట్లాడుతూ.... అన్ని వార్డులలో ఆంటీ లార్వా స్ప్రే చేయించాలని ఆయిల్ బాల్స్ వేయాలని దోమల నివారణ కొరకు ఫాగింగ్ చేయించాలని సిబ్బందికి ఆదేశించరు రెస్టారెంట్స్ ఫాస్ట్ ఫుడ్ సెంటర్లలో నాణ్యత ప్రమాణాలు పాటించకుండా నడిపినచో రోజువారి దాడులు నిర్వహించాలని సిబ్బందికి ఆదేశించారు ఫ్రిడ్జ్ లలో మాంసం నిల్వ ఉంచి మరుసటి రోజు వాడినచో తనిఖీలు నిర్వహించి జరిమానా విధించాలని మున్సిపల్ సిబ్బందికి ఆదేశించినారు. ఫుట్ పాత్ ప్రక్కన ఉన్న తోపుడు బండ్లు, మిర్చి బండ్ల యజమానులు తినుబండారాలపై కవర్ కప్పి ఉంచవలెను. లేనిచో చట్టరీత్యా చర్యలు తీసుకొనబడునని తెలిపారు. మున్సిపల్ ఆటోలకు తడి చెత్త, పొడి చెత్త వేరు చేసి ఇవ్వాలని ఆటో యజమానులు జంక్షన్ ల వద్ద ఆటోలు పెట్టి ప్రజలకు ఇబ్బంది చేసినచో తగు చర్యలు తీసుకొనబడునని తెలిపారు. అరటిపండ్ల బండ్లు రోడ్లపై పెట్టినచో తొలగించబడునని తెలిపారు. ప్రజలందరూ సహకరించాలని కోరినారు మెట్పల్లి మున్సిపల్ స్వచ్ఛ పట్టణంగా తీర్చిదిద్దుతామని తెలిపినారు. ప్లాస్టిక్ కవర్ వాడకుండా జ్యూట్ బ్యాగులు వాడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి సానిటరీ ఇన్స్పెక్టర్ రత్నాకర్, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ విష్ణు, ముజీబ్, నిజాం, అశోక్ నరేష్ పాల్గొన్నారు.

# ఎల్లమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్



**జగిత్యాల ఆగస్ట్ 22 (ప్రజామంటలు) :** రూరల్ మండలం పోరండ్ల గ్రామంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో నిర్మించిన రేణుక ఎల్లమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట మరియు అన్నదాన కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేసిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ . ఈ సందర్భంగా ఎమ్మెల్యే నీ ఆశీర్వదించి,శాలువాతో సత్కరించిన అర్చకులు, గౌడ సంఘం సభ్యులు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.... గౌడ సంఘం అభివృద్ధికి 4 లక్షల నిదులు మంజూరు చేయటం జరిగిందన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ సహకారం తో జగిత్యాల అభివృద్ధికి కృషి చేస్తాను. జగిత్యాల అభివృద్ధి ధ్యేయంగా పని చేస్తా. రుణ మాఫీ కానీ వారు అధైర్య పడవద్దు. అందరికీ రుణమాఫీ చేస్తామని మంత్రి తుమ్మల హామీ ఇచ్చారు. కొన్ని సాంకేతిక కారణాల వల్ల రుణమాఫీ ఆలస్యం అయింది అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో గౌడ సంఘం సంక్షేమం కోసం కృషి చేస్తా అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు నక్కల రవీందర్ రెడ్డి, ఆరే రవి, నాగిరెడ్డి గంగారెడ్డి, గుంటి రవి, నక్క హరీష్, మెడపట్ల శేఖర్, గౌడ సంఘం అధ్యక్షులు మల్లేశం గౌడ్, గౌడ సంఘం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



**ధర్మపురి పట్టణంలో నెంబర్ ప్లేట్ లేని, నంబర్ ప్లేట్ సరిగా లేని 11 టూ వీలర్ వాహనాలను ధర్మపురి పట్టుకున్న పోలీసులు. ఇట్టి వాహనాలకు ఎంవీ యాక్ట్ లో ఫైన్ వేసి, నెంబర్ ప్లేట్ పెట్టిన తర్వాత వారి వాహనాలను ఇవ్వడం జరుగుతుంది అని ధర్మపురి సిఐ రామ్ నర్సింహా రెడ్డి తెలిపారు.**

# నేడు రాష్ట్రవ్యాప్తంగా ధర్నాలు.. చేవెళ్లలో కేటీఆర్, ఆలేరులో హరీష్ రావు..



**హైదరాబాద్ (ప్రజా మంటలు) :** రైతు రుణమాఫీ కోసం బీఆర్ఎస్ నేడు రాష్ట్రవ్యాప్తంగా ధర్నా చేపట్టింది. ఎటువంటి ఆంక్షలు లేకుండా రైతులందరికీ రూ. 2 లక్షల రుణమాఫీ చేయాలనే డిమాండ్‌తో బీఆర్ఎస్ పార్టీ ఇవాళ రాష్ట్రవ్యాప్తంగా 119 అసెంబ్లీ నియోజకవర్గాల్లో ధర్నా చేపట్టనున్నది.చేవెళ్లలో కేటీఆర్, ఆలేరులో హరీష్ ధర్నా చేపట్టనున్నారు. రాష్ట్ర రైతాంగానికి బాసటగా నిలిచేందుకు బీఆర్ఎస్ కార్యాచరణ ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ మేరకు పార్టీ శ్రేణులను బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఆదేశాలతో వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కార్యాచరణను రూపొందించారు. పార్టీని వీడిన ఎమ్మెల్యేలు ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గాలు, కాంగ్రెస్ సర్కార్‌లో మంత్రులు ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గాల కేడర్‌ను సమాయత్తపరిచి కార్యక్రమ విజయానికి కావలసిన ఏర్పాట్లు చేసింది. ఏ నియోజకవర్గాల్లో ఎవరి ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించనున్నారో కేటీఆర్ బుధవారం పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు.


# వ్యక్తిగత పరిశుభ్రత తోపాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

## డాక్టర్ కే. గీతరాణి
## (రిపోర్టర్: కందుకూరి రాజన్న)

**ఎల్కతుర్తి ఆగస్ట్ 22 (ప్రజామంటలు) :** ఎల్కతుర్తి మండలం జగన్నాథ్ పూర్ గ్రామంలో విద్యార్థులు ప్రతి రోజు వ్యక్తి గత పరిశుభ్రత తోపాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని డాక్టర్ కే. గీతరాణి తెలిపారు. గురువారం మండల పరిషత్ యూపీఎస్ జగన్నాథ్ పూర్ పాఠశాలలో సీజనల్ హెల్త్ క్యాంపు కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రావుల కార్ (ఆర్.కే.) వెంకటేష్ పీ.ఆర్.టీ.యూ.తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు,హనుమకొండ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ హెల్త్ ఆఫీసర్లను ఆహ్వానించడం జరిగింది.సీజనల్ హెల్త్ క్యాంప్ ముఖ్య కార్యనిర్వాహణాధికారిణీ డాక్టర్ కే. గీతారాణి మాట్లాడుతూ.... ప్రతిరోజు విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత అవసరమని,పరిసరాలను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.తాగి పడేసిన కొబ్బరి బోండాల వల్ల,టైర్ల వల్ల గాని అందులో నిలిచిన నీళ్లలో దోమలు గుడ్లు పెట్టి పెద్దవై ఇతరత్రా చెత్త చెదారం వల్ల దోమలు చేరి డెంగ్యూతో పాటు ఇతరత్రా విష జ్వరాలు వస్తాయని తెలియజేశారు.విద్యార్థులు ప్రతిరోజు పరిశుభ్రంగా ఆహారం తినే ముందు కాళ్లు చేతులు పరిశుభ్రంగా సబ్బుతో కడుగుకోవాలని, ఆరోగ్యంగా ఉండాలంటే ప్రతి రోజు తాజా పండ్లు కూరగాయలు, ఆకుకూరలు, గుడ్లు, చికెన్, చేపలు, పప్పులు, పాలు వంటి పోషక విలువలతో కూడిన ఆహార పదార్థాలను సమతుల్యంగా తీసుకోవాలని విద్యార్థులకు హితవు పలికారు. క్యాంపు సూపర్వైజర్ కే. సంపత్ రెడ్డి మాట్లాడుతూ.... డెంగ్యూ వంటి విష జ్వరాలు మనిషి యొక్క రెసిస్టెన్స్ పవర్ దెబ్బతీయడమే కాక అనారోగ్యాన్ని కలుగజేసి,చివరికి ప్రాణం పోయే అవకాశం ఉంటదని అన్నారు.కాబట్టి చుట్టుపక్కల ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకొని హెల్త్ కేర్. తీసుకోవాలని ఏఎన్ఎం ఆశా వర్కర్ రాధా విద్యార్థులకు మందులు ఇచ్చారు.







జగిత్యాల పట్టణం లో ఎస్.ఆర్. మల్టిస్పెషాలిటీ డెంటల్ హాస్పటల్ ను ప్రారంభించిన జగిత్యాల మున్సిపల్ చైర్పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్



# గల్ఫ్ మోసాలు మరియు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన మరియు శిక్షణ సదస్సు

- విదేశాల్లో ఉద్యోగాల, ఉపాధి కోసం వెల్లేవారు నకిలి ఏజెన్సీ, ఏజెంట్లను ఆశ్రయించి మోసపోవద్దు
- ఏజెన్సీ, ఏజెంట్లచే మోసపోయిన బాధితులు నిర్భయమగా పోలీసులను సంప్రదించండి

**ఎస్పి అశోక్ కుమార్**

**జగిత్యాల ఆగస్ట్ 22 (ప్రజామంటలు) :** జిల్లాలో జరుగుతున్న గల్ఫ్ మోసాల నివారణ మరియు పాటించవలిసన నియమాల గురించి నిరుద్యోగ యువతకు,బాధితులకు మరియు ఏజెంట్లకు గురువారం స్థానిక సుమంగళి గార్డన్ లో పోలీస్ శాఖ మరియు ప్రొటెక్టర్ ఆఫ్ ఏమిగ్రాంట్స్ హైదారాబాద్, మినిస్ట్రీ ఆఫ్ ఎక్సటర్నల్ ఎఫైర్స్ వారి ఆద్వర్యంలో అవగాహన మరియు శిక్షణ కార్యక్రమని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ....గల్ఫ్ ఏజెన్సీలు, ఏజెంట్ లు ఇమిగ్రేషన్ యాక్ట్ 1983 నిబంధనలకు లోబడి మాత్రమే పనిచేయాలని సూచించారు. ఏజెన్సీలు అభ్యర్థులకు ఉద్యోగాలు ఇచ్చే కంపెనీల వివరాలు, జీతభత్యాలు మరియు ఇతర సమాచారాన్ని అభ్యర్థులకు సరిగ్గా తెలపాలని సూచించారు. ఉపాధి నిమిత్తం గల్ఫ్ దేశాలకు వెళ్ళు యువకులు ప్రభుత్వ లైసెన్స్ గల ఏజెన్సీల ద్వారా మాత్రమే వీసాను పొందాలని సూచించారు.గల్ఫ్ కి వెళ్లే నిరుద్యోగ యువకులు అత్యవసర సమయంలో హెల్ప్ లైన్ టోల్ ఫ్రీ నెంబర్ 1800113090 లేదా 7428321144 వాట్సాప్ ద్వారా సంప్రదించి సందేహాలను అమృతం చేసుకోవాలని అన్నారు. ప్రభుత్వ లైసెన్స్ లేని ఏజెంట్లు తక్షణమే లైసెన్స్ ను పొంది నిబంధనలకు లోబడి పనిచేయాలని సరైన వీసా, డాక్యుమెంట్ లేనిది నిరుద్యోగ యువతను గల్ఫ్ దేశాలకు పంపించకూడదని ,నిబంధనలను పాటించని ఏజెన్సీలు మరియు ఏజెంట్ల పై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఎవరైనా అభ్యర్థులు ఏజెన్సీలచే మోసపోతే సంబంధిత పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసి పోలీసు వారి సహాయం పొందగలరని సూచించారు. ఈ సందర్భంగా ఇమిగ్రేషన్ అదికారులు ఇమిగ్రేషన్ యాక్ట్ నియమనిబంధనల గురించి వివరిస్తూ, గల్ఫ్ ఏజెన్సీలు మరియు ఏజెంట్లు మరియు నిరుద్యోగ యువకులు బాధితులు అడిగిన సందేహాలను నివృత్తి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డీఎస్పీ లు రఘు చందర్,ఉమామహేశ్వర రావు, రంగ రెడ్డి, ఏ రవి కుమార్ పిఓఈ- 2 ( ప్రొటెక్టర్ ఆఫ్ ఏమిగ్రాంట్స్) ఆర్. కృష్ణ కుమార్ ఏఎస్ఓ మరియు సి.ఐ లు, ఎస్.ఐ లు ఏజెన్సీ ల సభ్యులు పాల్గొన్నారు.






# ఉపాధి నైపుణ్య శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం



**జగిత్యాల ఆగస్ట్ 22 (ప్రజామంటలు) :** జిల్లాలో బీసీ నిరుద్యోగ యువతకు ఉపాధి నైపుణ్య శిక్షణకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లుజిల్లా వెనకబడిన తరగతుల అభివృద్ధి అధికారి సాయిబాబా ఒక ప్రకటనలో తెలిపారు.అర్హులైన అభ్యర్థులు వెబ్ సైట్ tgbestudycircle.cgg.gov.in లో ఈ నెల 24 వరకు దరఖాస్తు చేసుకున్నారు. హైదరాబాదులోని కుషాయిగూడలో ఎలీ హెూప్ టెక్నికల్ స్కిల్స్ అకా డమీ ఆధ్వర్యంలో 100 మంది అభ్యర్థులకు 90 రోజుల పాటు నాన్ రెసిడెన్షియల్ శిక్షణ ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. శిక్షణ కాలం పూర్తయిన తర్వాత అకాడమీ వారే ఉద్యోగాలు కల్పిస్తారని తెలిపారు. శిక్షణ కాలంలో ఒక్కో అభ్యర్థికి నెలకు రూ.4 వేల చొప్పున భృతిని సంస్థ అందిస్తుందన్నారు. పదో తరగతి, ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులైన 18 నుంచి 25 ఏళ్ల అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. పదో తరగతి మార్కుల ఆధారంగా ఎంపిక ఉంటుందన్నారు. కుటుంబ వార్షికాదాయం రూ.5 లక్షల లోపు ఉండాలన్నారు. మరిన్ని వివరాలకు 0878-2268686 నెంబర్ ను సంప్రదించాలని సూచించారు.

# అచ్యుతాపురం సెజ్ ఘటనపై ఉన్నతస్థాయి కమిటీ పరిశ్రమలో పూర్తిస్థాయి
## భద్రత చేపట్టలేదు ఫార్మా కంపెనీని పరిశీలించిన సిఎం చంద్రబాబు

**అనకాపల్లి,ఆగస్ట్23 (ప్రజామంటలు) :**అచ్యుతాపురం సెజ్ ఘటనపై ఉన్నతస్థాయి కమిటీ ఏర్పాటు చేస్తున్నట్లు ఏపీ సీఎం చంద్రబాబు వెల్లడించారు. ప్రమాదం చోటుచేసుకున్న ఫార్మా కంపెనీని పరిశీలించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. మృతి చెందిన వారి కుటుంబాలకు రూ.కోటి, తీవ్రంగా గాయపడిన వారికి రూ.50లక్షలు, గాయపడిన వారికి రూ.25లక్షలు ఆర్థిక సాయం ప్రకటించినట్లు సీఎం చంద్రబాబు తెలిపారు. బాధిత కుటుంబాలకు అండగా ఉంటామన్నారు. 'పరిశ్రమల్లో భద్రతకు ప్రాధాన్యం ఇవ్వాలి. కానీ, ఇక్కడ నిబంధనల మేరకు ఎస్ఓపీ అనుసరించలేదని తెలుస్తోంది. పరిశ్రమల్లో పూర్తిస్థాయి భద్రతా ప్రమాణాలు చేపట్టలేదు. గత ఐదేళ్లలో విశాఖలో 119 ఘటనల్లో 120 మంది మృతి చెందారు. పరిశ్రమల్లో వెంటనే అంతర్గత విచారణ చేపట్టాలి. రెడ్ కేటగిరిలోని పరిశ్రమలన్నీ కచ్చితంగా ఎస్ఓపీని పాటించాలి. ఎసెన్షియా ఫార్మా కంపెనీ ఘటనపై ఉన్నత స్థాయి విచారణ కమిటీ వేస్తున్నాం. పరిశ్రమలో ఏం జరిగింది.. లోపాలపై కమిటీ విచారిస్తుంది. నివేదిక వచ్చాక ఎవరు తప్పుచేసినా వదిలిపెట్టం.. శిక్షిస్తాం. బాధిత కుటుంబాలు, క్షతగాత్రులకు పరిహారం కంపెనీ నుంచే ఇప్పిస్తున్నాం. ఆ తర్వాత తీసుకోవాల్సిన చర్యలు చేపడతాం. పరిశ్రమల్లో సేఫ్టీ ఆడిట్ కోసం కూడా ఓ కమిటీని ఏర్పాటు చేస్తాం. ఇలాంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటాం'అని చంద్రబాబు తెలిపారు. అంతకుముందు



అచ్యుతాపురం ఫార్మా ప్రమాద బాధితులను మెడికవర్ ఆస్పత్రిలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పరామర్శించారు. ప్రమాద వివరాలను బాధితులను అడిగి తెలుసుకున్నారు. ధైర్యంగా ఉండాలని బాధితులకు సీఎం చంద్రబాబు భరోసా ఇచ్చారు. ప్రభుత్వం అన్నివిధాలా చూసుకుంటుందని బాధితులకు సీఎం భరోసా ఇచ్చారు. ఎంత ఖర్చు అయినా రక్షించుకుంటామని హామీ ఇచ్చారు. తాము అండగా ఉంటామని.. ధైర్యంగా ఉండాలని బాధితులకు ముఖ్యమంత్రి చంద్రబాబు ధైర్యం చెప్పారు.అవసరమైన వారికి ప్లాస్టిక్ సర్జరీ కూడా చేయిస్తామని అన్నారు. బాధితుల కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. అయితే, మెడికవర్ ఆస్పత్రి దగ్గర సీఎం చంద్రబాబు భావోద్వేగం అయ్యారు. ఫార్మా కంపెనీలో జరిగిన ఘటన తీవ్రంగా కలచివేసిందని ఆవేదన




వ్యక్తం చేశారు. 17 మంది మృతి, 36 మందికి గాయాలయ్యాయాని అధికారులు చంద్రబాబుకు వివరించారు. 10 మందికి తీవ్రగాయాలు, 26 మందికి స్వల్పగాయాలు అయ్యాయని తెలిపారు. బాధితులందరికీ మెరుగైన వైద్య సేవలందించాలని ఆదేశించారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సందర్భంగా ఫార్మా ప్రమాద మృతుల కుటుంబాలకు రూ. కోటి పరిహారం ప్రకటించారు. తీవ్ర గాయాలైనవారికి రూ.50 లక్షల చొప్పున పరిహారం అందిస్తున్నట్లు వెల్లడించారు. స్వల్ప గాయాలైన వారికి రూ.25 లక్షల చొప్పున పరిహారం ఇస్తున్నట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు.

# సిమెంట్ టెక్నికల్ మొబైల్ ల్యాబ్ వాహనాన్ని ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్ తక్కళ్లపెల్లి



**జమ్మికుంట ఆగస్ట్ 22 (ప్రజామంటలు) :** ఇల్లంధకుంట దేవస్థానంలో అల్ట్రాటెక్ సిమెంట్ టెక్నికల్ మొబైల్ ల్యాబ్ వాహనం ప్రారంభించిన జమ్మికుంట మునిసిపల్ ఛైర్మన్ తక్కళ్లపల్లి రాజేశ్వర్ రావు..ఈ కార్యక్రమంలో అల్ట్రాటెక్ టెక్నికల్ తెలంగాణ స్టేట్ ఇంచార్జ్ నందిక, శ్రీనివాస్ రావు .మహాలక్ష్మి ఐరన్ హార్డ్వేర్ రామడుగు రవీందర్ రావు, మార్కెటింగ్ ఆఫీసర్ ముఖేష్, టెక్నికల్ ఆఫీసర్ శ్రీకాంత్, కుమార్, మున్సిపల్ కమీషనర్ ఎం డీ అయాజ్, గౌరవ కౌన్సిలర్లు దయ్యాల శ్రీనివాస్, పాతకాల రమేష్, మేస్త్రీలు భూపతి రమేష్, మురళి, రాజయ్య, కుమార్ జమ్మికుంట ఇల్లంతకుంట కు సంబంధించిన మేస్త్రీలు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలకు కంపెనీ నుంచి పరిహారం ఇప్పటికే కేసు నమోదు చేశామన్న మంత్రి



**అనకాపల్లి,ఆగస్ట్23 (ప్రజామంటలు) :** అచ్యుతాపురం ఫార్మా కంపెనీ ప్రమాదం దిగ్భ్రాంతి కలిగించిందని మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు. 17 మంది మృతిచెందడం బాధాకరమన్నారు. వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. బాధితులకు ప్రభుత్వం అండగా ఉంటుందని చెప్పారు. ఇప్పటికే కంపెనీ యాజమాన్యంపై కేసు నమోదు చేశామన్నారు. కంపెనీ నుంచి బాధితులకు పరిహారం ఇప్పిస్తామని వివరించారు. ప్రభుత్వం తరపున కూడా సహకారం అందిస్తామన్నారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందిస్తున్నట్లు మంత్రి తెలిపారు. చివరి బాధితుడి వరకు న్యాయం చేసేందుకు కట్టుబడి ఉన్నామన్నారు. సీఎం చంద్రబాబు నేడు బాధితులను పరామర్శిస్తారని కొల్లు రవీంద్ర తెలిపారు.

# అచ్యుతాపురం ఘటన బాధాకరం.. మాపై నెట్టే ప్రయత్నం చేయొద్దు..!



**అనకాపల్లి,ఆగస్ట్23 (ప్రజామంటలు)** అచ్యుతాపురం ఘటన బాధాకరం అన్నారు వైసీపీ నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబు.. కానీ, ప్రమాదాలు జరిగిన సమయంలో కూడా నెపం మాపై నెట్టే ప్రయత్నం చేయటం దురదృష్టకరం అన్నారు..ఇక, అచ్యుతాపురం ప్రమాదాన్ని ప్రభుత్వం సీరియస్ గా తీసుకున్నట్టు లేదన్న ఆయన.. ప్రమాదానికి కారకులు ఎవరో గుర్తించి చర్యలు తీసుకోవాలి తప్ప నిందలు వేయటం సరికాదు అన్నారు.. ప్రమాదాలు మా ప్రభుత్వంలో.. ఇప్పటి ప్రభుత్వంలో జరుగుతాయి.. అయితే, 2 గంటలకు ప్రమాదం జరిగితే 4 గంటలకు హెూమ్ మంత్రి ప్రెస్ మీట్ పెట్టినా.. ప్రమాదం గురించి ప్రస్తావించలేదని విమర్శించారు.. మరోవైపు.. కోటి రూపాయలు నష్ట పరిహారం ఇవ్వటానికి చంద్రబాబు ఇబ్బంది పడ్డారు అని వ్యాఖ్యానించారు అంబటి.. నష్టపరిహారం కోటి ఇస్తేనే డెడ్ బాడీలు తీసుకెళ్తామని బాధితులు ఆందోళన చేయటం ఇందుకు నిదర్శనంగా పేర్కొన్నారు. చంద్రబాబుపై నమ్మకం లేకనే.. వారు ఇలా చేసి ఉంటారన్నారు.. మాటలు మార్చటం చంద్రబాబుకి అలవాటు.. కాబట్టి మళ్ళీ నష్టపరిహారం ఇవ్వకపోతే ఇబ్బంది కాబట్టి బాధితులు ఆందోళన చేసి ఉంటారని ఎద్దేవా చేశారు.. ప్రమాదం జరిగిన తర్వాత చేపట్టాల్సిన చర్యల్లో కూడా ప్రభుత్వం ఫెయిల్ అయ్యిందని ఆరోపించారు మాజీ మంత్రి అంబటి రాంబాబు..

# గాంధీ ఎదురుగా గుర్తుతెలియుని డెడ్ బాడీ



**సికింద్రాబాద్ ఆగస్ట్ 22 (ప్రజామంటలు) :** చిలకలగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో ఓ గుర్తు తెలియని శవం లభ్యమయింది. ఎస్సై బాలరాజు తెలిపిన వివరాల ప్రకారం ఈనెల 21న గాంధీ ఆసుపత్రి ఎదురుగా కిందపడి ఉన్న గుర్తుతెలియని దాదాపు 35 నుంచి 40 ఏండ్ల వయసు కలిగిన డెడ్ బాడీ ని చూసిన పెట్రోలింగ్ చేస్తున్న పోలీసులు స్టేషన్ కు సమాచారం ఇచ్చారు. డెడ్ బాడీ వద్ద ఎలాంటి వివరాలు లభించకపోవడంతో శవాన్ని మార్చురికి తరలించి భద్రపరిచారు. ఫోటోలోని వ్యక్తిని గుర్తుపట్టిన వారు పోలీస్ స్టేషన్ లో తమను సంప్రదించాలని ఎస్సై కోరారు.

EDITED, PRINTED AND PUBLISHED BY CH.V. PRABHAKAR RAO AND PRINTED AT SRI SHARADHA OFFSET PRINTERS. H.NO.9-14/8/3, BUGGARAM VILLAGE AND MANDAL, BUGGARAM GRAMAPANCHAYATH- 505454, JAGTIAL DISTRICT, TELANGANA STATE.. PUBLISHED AT 6-6-206,PADMA NAGAR, JAGTIAL - 505327, JAGTIAL DISTRICT, TELANGANA STATE. EDITOR : CH V. PRABHAKAR RAO, RNI T.C. TELTEL01938. FILE NO.1349985 PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com